
ఆంధ్రజ్యోతి





పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
● మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు
6లో..

రూపాయికే.. ఇంటి ప్లాను
పేద, మధ్య తరగతికి వెసులుబాటు
8లో..



ఉండవల్లిలో ఇటీవల చేపట్టిన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం

# సీడ్ రోడ్డు.. శరవేగం

- రెండో దశ విస్తరణకు తొలిగిన అడ్డంకి
- 14 ఎకరాలు ఇచ్చిన 27 మంది రైతులు
- సీఆర్‌డీఏ కమిషనర్‌కు అంగీకారపత్రాలు

(ఆంధ్రజ్యోతి, తాడేపల్లి, గుంటూరు)

రైతుల సానుకూలతతో సీడ్ యాక్సెస్ రోడ్డుకు లైన్‌క్లియరైంది. రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టిన సీఆర్‌డీఏకు రాజధాని రైతులు శుభ సంకేతాలు ఇస్తున్నారు. రాజధానిలో ఈ-3 సీడ్ యాక్సిస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించి ఉండవల్లిలో సీడ్ యాక్సిస్ రోడ్డు పరిధిలో 34 మంది రైతుల నుంచి 20 ఎకరాల భూమి రావాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం 27 మంది రైతులు 14 ఎకరాల ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఈ రోడ్డుకు సంబంధించి ఇప్పటికే 25 వరకు కోర్టు కేసులున్నాయి. దీంతో మొదటి దశలోనే రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. ఈ పరిస్థితుల్లో రెండోదశ విస్తరణ పనుల్లో భాగంగా ఉండవల్లి నుంచి పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అధికారులు సన్నాహాలు చేపట్టారు. మంగళగిరిలోని సుందరయ్య కాలనీ మీదగా ఎలివేటెడ్ కారిడార్‌ను ఎన్‌హెచ్-16కు అనుసంధానించాలి. ఈ ఎలివేటెడ్ కారిడార్‌కు కూడా సీఆర్‌డీఏ అధికారులు శ్రీకారం చుట్టారు. ఇదే సమయంలో సీడ్ యాక్సెస్ రోడ్డుతో పాటు ఈ-11, 13 రోడ్లను కూడా సమాంతరంగా ఎన్‌హెచ్-16 వరకు విస్తరించడానికి ఇప్పటికే సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. రెండోదశలో ఎర్త్‌వర్క్ పనులు జరుగుతున్నాయి. అయితే మొదట్లో భూములు ఇవ్వడానికి ససేమిరా అన్న కొంతమంది రైతులు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భూ సమీకరణ కింద పెనుమాకలో 28.25 ఎకరాలు ఇవ్వడానికి 14 మంది రైతులు గురువారం అంగీకార పత్రాలు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అందజేశారు. అలాగే, ఉండవల్లిలో 22 మంది 14 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. ఈ భూముల కారణంగా కొండవీడు వాగు వరద నిర్వహణ పనులతో పాటు పలు అంతర్గత రహదారుల అనుసంధాన పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది.

**రైతుల సహకారం ... కమిషనర్ హర్షం**

ఉండవల్లి సీఆర్‌డీఏ కార్యాలయంలో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో రైతుల సహకారం మరువలేనిదన్నారు. రైతులకు ఇబ్బందులు కలగనివ్వమని తెలిపారు. మిగిలిన రైతులు కూడా భూములు ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్‌తేజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిన్నికృష్ణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## భూ సమీకరణకు రైతులు సై



రైతుల నుంచి ఒప్పందాలు చేసుకుంటున్న సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు తదితరులు

రాజధాని అమరావతి అభివృద్ధిలో ఇప్పటి వరకు భాగం కాని రైతులు ఒక్కొక్కరుగా రాజధాని కోసం 'మేము సైతం' అంటూ ముందుకు వస్తున్నారు. 2014- 19 మధ్య జరిగిన భూ సమీకరణలో భూములివ్వడానికి నిరాకరించిన రైతులు ప్రస్తుతం స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. తాజాగా ఉండవల్లి, పెనుమాక గ్రామాలకు చెందిన 36 మంది రైతులు భూ సమీకరణ పథకం కింద స్వచ్ఛందంగా మొత్తం 40.25 ఎకరాలు భూమిని సీఆర్డీఏ అధికారులకు అందజేశారు. రైతుల చొరవతో రాజధాని ప్రాంతంలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి, భవన నిర్మాణ పనులు వేగవంతం కావడానికి మార్గం సులభమవుతోందని సీఆర్డీఏ అధికారులు చెబుతున్నారు. ఉండవల్లి, పెనుమాకల రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించడంతో రోడ్డు నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో పెనుమాక నుంచే రోడ్డు వేశారు. విజయవాడ నుంచి వచ్చేవారు అక్కడి వరకు కరకట్ట రోడ్డు మీద వచ్చి, అక్కడి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డులోనే రావాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు భూములు ఇవ్వడానికి ఆ రైతులు ముందుకు రావడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో తాడేపల్లిలోని కనకదుర్గమ్మ వారధి వరకు అప్రోచ్ రోడ్డు వేయడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

**ఒక్కొక్కరుగా భూ సమీకరణకు..**

రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ ద్వారా 33,800 ఎకరాలను సమీరించాలని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 31 వేల ఎకరాల భూసమీకరణ సునాయాసంగా జరిగింది. అయితే పెనుమాక, ఉండవల్లి, నిడమర్రు వంటి పలు గ్రామాలకు చెందిన రైతులు భూములు ఇచ్చేందుకు నిరాకరించారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో నిరాకరించిన రైతులు కూడా భూములు ఇచ్చేందుకు ఒక్కొక్కరుగా ముందుకు వస్తున్నారు. కిందటేడాది చివర్లో ఒకసారి, ఈ ఏడాది తొలి అర్ధభాగంలో మరోసారి తమ భూములు భూ సమీకరణ కింద ఇచ్చేందుకు రైతులు ప్రస్తుతం ముందుకు వస్తున్నారు. 2024 నుంచి ఇప్పటి వరకు పెనుమాకలో 244 మంది 194.78 ఎకరాలు, ఉండవల్లిలో 97 మంది 56.56 ఎకరాలను సీఆర్డీఏకు అందజేశారు. కాగా మిగిలిన రైతుల్లో పలువురు తమ భూములు ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల భూసేకరణకు వెళ్తామని భావించిన ప్రభుత్వం సానుకూల వాతావరణం నేపథ్యంలో భూ సమీకరణకే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

# బర్లీకి గడువు పెంపు



మార్కెట్‌యార్డులో బర్లీ పొగాకు కొనుగోళ్లు (పాత చిత్రం)

**రూ.128 కోట్లు మిగులు**

మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రూ.273 కోట్లు కేటాయించింది. మార్క్‌ఫెడ్ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు రూ.145 కోట్ల విలువైన బర్లీ పొగాకును మాత్రమే కొనుగోలు చేశారు. అంటే కేటాయించిన నిధుల్లో ఇంకా రూ.128 కోట్లు మిగులు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 25తో కొనుగోళ్లకు తెరపడనుంది. ప్రస్తుతం ఉన్న మూడు కేంద్రాల్లో గడువు ముగిసే నాటికి గరిష్ఠంగా ఇంకో రెండు వేల క్వింటాళ్ల బర్లీ సేకరణ జరగొచ్చని అంచనా. కేటాయించిన నిధుల్లో భారీగా మిగులుపై మార్క్‌ఫెడ్ నుంచి పొంతన లేని సమాధానాలు వస్తున్నాయి.

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

కొనుగోళ్లు లేక ఆందోళనలో ఉన్న బర్లీ రైతులకు ఉపశమనం కలిగిస్తూ మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం జూన్ నుంచి కొనుగోళ్లు చేపట్టింది. సెప్టెంబరు నెలాఖరుతో బర్లీ కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. అయితే రైతుల వద్ద ఇంకా భారీగా నిల్వలు ఉన్నాయి. మార్క్‌ఫెడ్ నివేదికల ఆధారంగా అక్టోబరు 15 వరకు కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. ఆ గడువు కూడా ముగిసింది. అయినా ఇంకా నిల్వలు భారీగా ఉండటంతో బర్లీ రైతుల కోసం రెండోసారి పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఈ నెల 25 వరకు బర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి షెడ్యూల్ ఇచ్చినట్లు మార్క్‌ఫెడ్ ప్రకటించింది. అయితే బాపట్ల జిల్లాలో బర్లీ నిల్వలు అధికంగా ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉన్నాయి. ప్రస్తుతం మూడు కేంద్రాల్లో మాత్రమే బర్లీ పొగాకు సేకరణ జరుగుతుంది. క్షేత్రస్థాయిలో రైతుల వద్ద ఇంకా దాదాపు 50,000 క్వింటాళ్ల వరకు బర్లీ నిల్వలు ఉన్నట్లు సమాచారం.

**ఈ నెల 25 వరకు కొనుగోళ్లు**

- మూడు కేంద్రాల్లో కొనసాగుతున్న సేకరణ
- ఇంకా రైతుల వద్ద దాదాపు 50,000 క్వింటాళ్లు

**ప్రతిబంధకంగా నిల్వ సమస్య**

నాలుగు జిల్లాల పరిధిలో పెద్దఎత్తున కేంద్రాలను ఏర్పాటు చేసి నాలుగు నెలల నుంచి మార్క్‌ఫెడ్ రైతుల నుంచి బర్లీ పొగాకును కొనుగోలు చేసింది. ఇప్పటికే బాపట్ల జిల్లాతో పాటు పొరుగు జిల్లాల్లో కూడా ఖాళీగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు గోడౌన్‌లన్నింటిని బర్లీ పొగాకు నిల్వల కోసం మార్క్‌ఫెడ్ తీసుకుంది. అయితే ప్రస్తుతం ఎక్కడ కూడా బర్లీ నిల్వల కోసం గోదాములు అందు బాటులో లేవు. అయితే ఆ పొగాకు నిల్వలకు గిడ్డంగుల లభ్యత ప్రతిబంధకంగా మారింది. దీంతో కొనుగోలు కేంద్రాలను తగ్గించారు. దీంతో కొనుగోళ్లు మందగించడం.. అదే సమయంలో గడువు కూడా ముగిసింది. అయితే రైతుల అభ్యర్థనల మేరకు ఇప్పటికే రెండు సార్లు కొనుగోళ్లకు సంబంధించి గడువు పెంచారు.

**2,11,000 క్వింటాళ్ల సేకరణ**

ఇప్పటి వరకు నాలుగు జిల్లాల పరిధిలో 2,11,000 క్వింటాళ్ల పొగాకును మార్క్‌ఫెడ్ సేకరించింది. ఇందులో బాపట్ల జిల్లా వాటా 1,42,500 క్వింటాళ్లు ఉండగా, గుంటూరు జిల్లాలో 32,500, పల్నాడు జిల్లాలో 23,000, ప్రకాశం జిల్లాలో 13,000 క్వింటాళ్లను కొనుగోలు చేసింది. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.93 కోట్లు జమయ్యాయి. ఇంకా రూ.52 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

# విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి

- నేతాజీనగర్ జడ్పీహెచ్ఎస్ సందర్శనలో కలెక్టర్

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లోని విద్యార్థులను ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల్లా భావించి వారికి బోధన చేయాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశించారు. లాలుపురంలోని నేతాజీనగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటో తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలిం చారు. పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించారు. విద్యార్థుల కు గుణాత్మక, ప్రామాణిక విద్యను అందించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులను ఆదర్శప్రా యమైన భావి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర రావు, ప్రధానోపాధ్యాయుడు అన్వర్‌బాషా, తదిత రులు కలెక్టర్ వెంట ఉన్నారు.



నేతాజీనగర్ జడ్పీ హైస్కూల్‌ని తనిఖీ చేస్తోన్న కలెక్టర్ అన్సారియా

**మిర్చి యార్డులో తనిఖీలు**

గుంటూరు: రైతు శ్రేయస్సుకు సహకరించి మిర్చియార్డులో క్రయవిక్రయాలు జరపాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశించారు. గురువారం జేసీ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి మిర్చియార్డులో కొనుగోళ్ల ప్రక్రియను తనిఖీ చేశారు. యార్డులో కార్యకలాపాలను ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక, మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకుడు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, వ్యాపారులు కలెక్టర్‌కు వివరించారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. ఎగుమతుల్లో తేజ రకం ప్రధానమైనది చెప్పారు. స్థానిక వినియోగానికి 334, 341 రకాలను ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటంతో ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. రాబోయే సీజన్‌లో మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి అనువైన వాతావరణ కల్పించాలని కలెక్టర్ వ్యాపారులకు, యార్డు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యార్డు గ్రేడ్-3 సెక్రెటరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్టేసింది రూ.కోట్లు.. రికవరీ సున్నా..



| జిల్లా | దుర్వినియోగం (రూ.కోట్లలో) | రికవరీ |
|---|---|---|
| పల్నాడు | 1.99 | 0.00 |
| బాపట్ల | 2.15 | 0.00 |
| గుంటూరు | 0.83 | 0.00 |
| మొత్తం | 4.97 | 0.00 |

- ఉపాధి పనుల్లో రూ.4.97 కోట్లు స్వాహా
- సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన వైనం
- అక్రమార్కులపై చర్యలు శూన్యం

(తెనాలి, ఆంధ్రజ్యోతి)

వలసలు తగ్గించి, పేదలకు నివసించే చోటే పని కల్పించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకానికి అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. అందిన కాడికి దోచుకుంటున్నారు. ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినా చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో అక్రమార్కులు రాజకీయ అండదండలతో రెచ్చిపోతున్నారు. తిలా పాపం.. తలా పిడికెడు.. అన్న చందంగా ఇందులో అందరి పాత్ర కనిపిస్తోంది. కూలీల కష్టాన్ని దోచుకున్నది కొందరైతే, దొంగ మస్టర్లతో సొమ్ము పక్కదారి పట్టించింది మరి కొందరు. రూ.కోట్లల్లో నిధులు పక్కదారి పట్టినట్లు బయటపడినా చర్యలు లేవు. సామాజిక తనిఖీల్లో వెలుగు చూస్తున్న ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో ఉపాధి పనుల్లో రూ.4.97 కోట్ల దుర్వినియోగం జరిగినట్లు సోషల్ ఆడిట్‌ల ద్వారా నిర్ధారించారు. కానీ, ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా అక్రమార్కుల నుంచి రికవరీ చేయలేదంటే.. ఏ స్థాయిలో వారికి అండదండలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

**ఉమ్మడి జిల్లాల్లో..**
**రూ.కోట్లల్లోనే అవినీతి**

పనికి హాజరు కాని కూలీలతో కుమ్మక్కై మస్టర్లలో పేర్లు నమోదు చేసి.. డబ్బులు జమయిన తర్వాత ఉపాధి సిబ్బంది పంచుకుంటున్నారు. చేయని పని చేసినట్లుగా.. పాత పనినే కొత్తగా చేసినట్టు చూపించి సొమ్ము కాజేస్తున్నారు. పలు చోట్ల నకిలీ జాబ్ కార్డుల కు బ్యాంకు ఖాతా సృష్టించి అవినీతికి పాల్పడ్డారు. ఇందులో కొందరు క్షేత్రస్థాయి సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీవోలు భాగస్వాములు అయ్యారన్న ఆరోపణలున్నాయి. ఒక్కో జిల్లాలో రూ.కోట్లల్లోనే అక్రమాలు వెలుగు చూశా యి. మొక్కుబడిగా సామాజిక తనఖీలు చేస్తూ.. అక్రమార్కులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్స రానికి రూ.4.97 కోట్లు అవినీతి జరిగినట్లు తేలింది. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి.. ఉద్యోగాల నుంచి తొల గించాలి. వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలి. చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధి కారులు మీన మేషాలు లెక్కపెడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## దీపావళికి ప్రత్యేక రైళ్లు



**గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):** దీపావళి పండగకు స్వస్థలాలకు వచ్చి వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రజా సంబంధాల అధికారి వినయ్‌కాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 07497 తిరుపతి - సికింద్రాబాద్ స్పెషల్ ఈ నెల 17న రాత్రి 7.40కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.30కి తెనాలి, 2.20కి గుంటూరు, 3 గంటలకు సత్తెనపల్లి, 18న వేకువజామున 4 గంటలకు నడికుడి, ఉదయం 8.30కి సికింద్రాబాద్ చేరుకొంటుంది. 07213 విజయవాడ - సికింద్రాబాద్ స్పెషల్ ఈ నెల 17, 18 తేదీల్లో ఉదయం 6.25 గంటలకు బయలుదేరి 7.03కి మంగళగిరి, 7.30కి గుంటూరు, 8.18కి సత్తెనపల్లి, 8.48కి పిడుగురాళ్ల, 9.18కి నడికుడి, మధ్యాహ్నం 12.18కి చర్లపల్లి, ఒంటి గంటకు సికింద్రాబాద్ చేరుకొంటుంది. 07214 సికింద్రా బాద్ - విజయవాడ స్పెషల్ ఈ నెల 17, 18 తేదీల్లో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 4.18కి చర్లపల్లి, 6.28కి నడికుడి, 6.58కి పిడుగురాళ్ల, రాత్రి 7.28కి సత్తెనపల్లి, 8.25కి గుంటూరు, 8.58కి మంగళగిరి, 9.30కి విజయవాడకు చేరుకుంటుంది.

# 80 లక్షల కుటుంబాలకు గ్యాస్ లబ్ధి

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 80 లక్షల కుటుంబాలకు ఉచిత గ్యాస్ పథకం లబ్ధి అందుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.మూడో విడత ఉచిత గ్యాస్ పంపిణీని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు లబ్ధిదారుల గృహాలను మంత్రి సందర్శించారు. ఉచిత గ్యాస్ పథకం నగదు జమపై ఆయా కుటుంబీకులను ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందుకుంటారన్నారు. సంబంధిత సిలిండర్లకు విని యోగదారులు నగదు చెల్లించిన 72 గంటల్లో వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దీపం పథకం ప్రవేశ పెట్టిందని చెప్పారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



మూడో విడత ఉచిత గ్యాస్ అందజేస్తున్న మంత్రి మనోహర్

# 181 మందిపై న్యూసెన్స్ యాక్ట్ కేసులు

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాత్రిళ్లు అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న 181 మందిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసిన పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం రాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, రాత్రి వేళ రోడ్లపై తిరుగుతూ ప్రజల భద్రతకు భంగం కలిగించే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాత్రి వేళల్లో చట్టవ్యతిరేక చర్యలను అరికట్టడం, ప్రజల శాంతి భద్రతను కాపాడడమే ఈ డ్రైవ్ ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. ప్రజలు రాత్రి వేళల్లో రోడ్డుపైకి అనవసరంగా రాకూడదని, చట్టాన్ని ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న, ప్రజా శాంతికి భంగం కలిగించినా స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మరింత మేలు



- కలెక్టర్ తమీమ్ అన్సారియా
- తగ్గింపు ధరలపై గుంటూరులో ఎగ్జిబిషన్, సేల్ ప్రారంభం

వ్యవసాయ పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా, కమిషనర్ శ్రీనివాసులు తదితరులు

8లో..

## జనవరి 4 నుంచి టైపు రైటింగ్ పరీక్షలు

గుంటూరు (విద్య), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరి 4న షార్ట్ హ్యాండ్, 24, 25 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టెక్నికల్, టైపు రైటింగ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ ప్రకాష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్దేశించిన సమయంలో ఫీజులు చెల్లించాలని, ఇందుకుగాను సమీపంలోని టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్స్ ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఆర్వీఆర్‌జేసీ అధ్యాపకురాలి పరిశోధనకు అవార్డు



డాక్టర్ కవితను అభినందిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు (విద్య) అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.కవిత పరిశోధనకు జాతీయ స్థాయిలో అవార్డు లభించినట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పుదుచ్చేరిలో వీడి గుడ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సహకారంతో బ్రైనీమీట్ సంస్థ అవార్డు అందజేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్ జి.కవిత.. అడసోర్షన్ ఆఫ్ టెక్స్‌టైల్ డైస్ యూసింగ్ బయో ఆక్టివ్ ఫిల్టర్ బెడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అవార్డు లభించినట్లు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, వివిధ విభాగాల డైరెక్టర్లు డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్ రావు, సీఈఓ డాక్టర్ ఆర్.హఫీజ్ తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.













# తనఇష్టం లేకుండా చెల్లిని చేసుకున్నాడనే హత్య

- గణేష్ హత్య కేసులో ఏడుగురి నిందితుల అరెస్టు
- ప్రేమ పెళ్లి చేసుకున్న 14 రోజులకే బావను చంపిన బావమరిది
- వివరాలు వెల్లడించిన ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తన ఇష్టం లేకుండా తన చెల్లిని ప్రేమ పెళ్లి చేసుకున్నాడనే.. అక్కసుతో బావను 14 రోజులకే అత్యంత దారుణంగా బావమరిది హత్య చేసిన కేసులో.. ఏడుగురు నిందితులను పాత గుంటూరు పోలీసులు అరెస్ట్ చేసినట్లు గుంటూరు ఈస్ట్ డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గురువారం పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, ఆయన వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండ లం యాడఊరు గ్రామానికి చెందిన కుర్రా గణేష్ బుడంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. దూరపు బంధువు, తెనాలి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కీర్తి వీరాంజనేయదేవిని పెళ్లి చేసుకునేందుకు పెళ్లి చూపులకు వెళ్లాడు. అయితే గణేష్ పొట్టిగా ఉన్నాడని, తన చెల్లెల్ని ఇవ్వనని దేవి అన్నయ్య కీర్తి దుర్గారావు అయిష్టం వ్యక్తం చేయడంతో.. వారి పెళ్లి చూపులతోనే ఆగిపోయింది.

అయితే అప్పటికే ఒకరి ఫోన్ నంబరు ఒకరు తీసుకున్న గణేష్, దేవి ఇద్దరూ తరచుగా మాట్లాడుకుంటూ ప్రేమలో పడ్డారు. ఇద్దరూ అమరావతిలో వివాహం చేసుకొని నల్లపాడు పోలీసులను ఆశ్రయిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దుర్గారావు పోలీసుల ముందే.. గణేష్‌ని చంపేస్తానని హెచ్చరికలు చేశాడు. అన్నట్లుగానే ఈ నెల 7న తన బావ గణేష్‌ను హతమార్చేందుకు పథకం రూపొందించాడు. తన స్నేహితులు కొలకలూరుకు చెందిన షేక్ నూర్ బాషా జిలాని, బత్తెన లోకేష్, కీర్తి పాములు, నందివెలుగు గ్రామానికి చెందిన తుమ్మల శివయ్య, జంప ని వంశీ, గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలేనికి చెందిన శా ఖమూరి గోపీకృష్ణ, కుంచనపల్లికి చెందిన దాసరి వీరయ్య తదితరుల సహకారంతో గణేష్‌ను అత్యంత దారుణంగా హత్య చేశాడు. పొన్నూరు రోడ్డులో ఎం కన్వెన్షన్ వద్ద దుర్గారావు మరో ఇద్దరు కలిసి... స్కూటీపై వస్తున్న గణేష్‌ను అడ్డగించి విచక్షణారహితంగా కత్తులతో పొడిచారు. అడ్డం వచ్చిన గణేష్ స్నేహితుడు రంగుల కరుణాని కూడా చంపేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ నుంచి కరుణ పారిపోయాడు. తీవ్ర రక్తపు మడుగులో ఉన్న గణేష్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే చనిపోయాడు. మృతుడి తండ్రి శివాంజనేయులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు, మృతుని బావమరిది దుర్గారావు నేరుగా కోర్టులో లొంగిపోయాడు. హత్యకు ఉపయోగించిన కత్తులు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం పరుచుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభను కనబరిచిన పాత గుంటూరు పోలీసులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినట్లు తెలిపారు.



నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ అజీజ్, సీఐ వెంకట ప్రసాద్. (వెనుక వరుసలో అరెస్టయిన నిందితులు (ఇన్‌సెట్‌లో) హత్యకు ఉపయోగించిన కత్తులు

# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుర్తించిన ఏఎంసీల పరిధిలో పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం చుట్టుగుంటలోని మార్కెటింగ్ ఏడీ కార్యాలయంలో ఆయన ఏఎంసీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఇందు కోసం అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనుభవం ఉన్న సిబ్బందికి డ్యూటీలు వేయాలన్నారు. అలానే ఏఎంసీల మార్కెట్ ఫీజు వసూళ్లని లక్ష్యం మేరకు చేయాలని ఆదేశించారు. రైతుబజార్ల ఆధునికీకరణకు ప్రతిపాదనలు నివేదించా లన్నారు. కృష్ణనగర్ రైతుబజార్ టెండర్ ప్రక్రియని పూర్తి చేసి.. త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేలా చేడాలన్నారు. మిర్చి యా ర్డులో ఎగుమతులకు లారీ ఓనర్ల కారణంగా ప్రతిష్టంభన తలె త్తకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆడిట్ అభ్యంతరాలు ఉంటే వెం టనే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డీడీ దివాకర్, ఏడీ సత్యన్నారాయణ చౌదరి పాల్గొన్నారు.



ఏఎంసీల సెక్రటరీలతో సమావేశమైన జేడీ శ్రీనివాసరావు

# గోల్డెన్ అవర్స్‌లో మెరుగైన పక్షవాత చికిత్సలు

● న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ

గుంటూరు మెడికల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పక్షవాతం వస్తే సకాలంలో స్పందించి గోల్డెన్ అవర్స్‌లో (మొదటి నాలుగున్నర గంట లు) వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఏ) జాతీయ అధ్యక్షురాలు, ప్రముఖ న్యూ రాల జిస్ట్ డాక్టర్ పి.విజయ సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో సా ధ్యమైనంత వరకు పక్షవాతం బారిన పడకుండా జాగ్రత్తలు పాటిం చాలన్నారు. పక్షవాత అవగాహన మాసం సందర్భంగా కొత్త పేటలో ని లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో గురువారం నిర్వహించిన స్ట్రోక్ సర్వైవర్స్ కేర్ గీవర్స్ మీట్‌లో ఆమె ముఖ్య అతిథిగా ప్రసం గించారు. పక్షవాతం బారిన పడ్డ రోగులకు గోల్డెన్ అవర్‌లో వైద్యచి కిత్సలు అం దిస్తే వారు కోలుకొని సాధారణ జీవితం గడిపే అవకా శాలు అధికం గా ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా పక్షవాతం నుంచి కో లుకున్న రోగులు (స్ట్రోక్ సర్వైవర్స్), వారి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను, జ్ఞాపకాలను, కో లుకున్న పద్ధతులను పంచుకున్నారు. కొంతమంది స్వచ్ఛందంగా వచ్చి మాట్లాడుతూ.. ఇలాంటి విలువైన కార్యక్రమానికి హాజరైన తరు వాత ప్రజల్లో అవగాహన పెంచడం మన కనీస బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు వీరమ్మ, రేష్మ, ఉషాకిరణ్ బెహరా, అజ్మానాజ్, అజయ్, సైకాలజిస్ట్ సరోజ, ఫిజియోథెరపీ, డైటీషియన్, లైఫ్ స్టైల్ కౌన్సిలింగ్ నిపుణులు పాల్గొన్నారు.



కేర్ గివర్స్ మీట్‌లో డాక్టర్ విజయ, డాక్టర్ వీరమ్మ

# మహిళ అత్యాచారం కేసు విచారణలో పురోగతి

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కదులుతున్న రైలు బోగీలో ఒంటరి మహిళపై అత్యాచారం, దోపిడీ కేసులో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నారు. రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన మహిళ ఈ నెల 13న సంత్రాగచ్చి- చెర్లపల్లి స్పెషల్ ట్రైన్‌లో సికింద్రాబాద్ వెళ్తోంది. ఆగంతుకుడు గుంటూరు సమీపంలో ఆమె ఉన్న బోగీలో ఎక్కేం దుకు ప్రయత్నించాడు. డోర్ తీయమని ప్రాధేయపడ్డాడు. కదిలే రైలు నుంచి పడిపోతాడని భయపడిన బాధిత మహిళ డోర్ తెరిచింది. దీంతో లోనికి ప్రవేశించిన ఆగంతకుడు కత్తితో ఆమెను బెదిరించి అత్యాచారం చేయడమే కాకుండా.. ఆమె బ్యాగును అప హరించుకుపోయాడు. రూ.5,600 నగదు, సెల్ ఫోను ఉన్నాయి. నిందితుడు నల్లపాడు పోలీస్‌స్టేషన్ వద్ద బోగీలోకి ప్రవేశించి కేవలం 12 నిమిషాల వ్యవధిలో పెదకూరపాడు రైల్వే స్టేషన్‌కు స మీపంలో రైలు వేగం నెమ్మదించడంతో దిగి పారిపోయాడు. బాధి తురాలు సికింద్రాబాద్ వెళ్లిన తర్వాత అక్కడ ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైలులో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారం ఘటన సంచలనం సృష్టించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రైళ్లలో ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల జాబితాను తిరగేస్తున్నారు. విజయవాడ, ఒంగోలుకు చెందిన పలువురిని అనుమానిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ఆయా అనుమానితుల ఫొటోలను బాధితురాలికి పంపి నిందితుడిని గు ర్తించే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు సీసీ ఫుటేజీలతో పాటు సెల్ ఫోన్ డంప్‌ను కూడా పరిశీలిస్తున్నారు.

గురువారం రాత్రికి నేరస్తుడికి సంబంధించి పోలీసులు కొంత పురోగతి సాధించినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో నిందితుడిని పట్టుకుంటామని రైల్వే పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకున్నామని సో షల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారాన్ని రైల్వే పోలీసులు ఖండించారు.

## తెనాలి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

తెనాలి క్రైం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెనాలి రైల్వే స్టేషన్ లో పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీ నం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్ఐ వెంక టాద్రి గురువారం వెల్లడించారు. (18189)టాటానగర్ నుంచి ఎర్నాకు ళం వెళ్లే రైలులో అనుమానాస్పదంగా బ్యాగు ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు అప్రమత్తమయ్యా రు. ఒకటవ ప్లాట్‌ఫాంలో రైలు ఆగగా నే బోగీలను సిబ్బంది పరిశీలించారు. ఎస్ 5 బోగీలో అనుమానాస్పదంగా ఉ న్న బ్యాగ్‌లో నాలుగు సీల్డ్ ప్యాకెట్లును గుర్తించారు. తహసీల్దారు కేవీ గోపాల కృష్ణ సమక్షంలో వాటిని పరిశీలించగా 4.4 కిలోల గంజాయి లభించింది. దీని పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



గంజాయి ప్యాకెట్లు పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటాద్రి, తహసీల్దార్ గోపాలకృష

## వరుస దొంగతనాల కేసులో నిందితుడి అరెస్టు

కొల్లిపర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వరుస దొంగ తనాల కేసుల్లో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఎస్ఐ కోటేశ్వరరావు వివరాలు మేరకు.. కొల్లిపరకు చెందిన షేక్ శేషావలి(19) వరుస దొంగతనాలకు పాల్ప డుతున్నాడు. గ్రామంలో ఈ నెల 12, 13వ తేదీల్లో రాత్రి జొన్నల జాన్‌రెడ్డి, దూళ్ల వెంక టపుల్లారావు, తియ్యగూర విద్యాసాగర్‌రెడ్డి గృహాల్లో దొంగ తనాలు జరిగాయి. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. నిందితుడు, కొల్లిపరకు చెందిన షేక్ శేషావలిని బుధవారం ఇంటి వద్ద అరెస్టు చేశారు. అతను దొంగిలించిన వస్తువులు ల్యాప్‌టాప్, ఫోను, వాచ్, సిల్వర్ రింగ్, బ్రాస్‌లెట్, దొంగతనానికి ఉపయోగించిన వస్తువును స్వాధీనం చేసుకున్నారు. గురువారం కోర్టులో నిందితుడిని హాజరు పర్చినట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితుడు

## ప్రధాని పర్యటనపైనా వైసీపీ ఫేక్ ప్రచారం!

▸▸ దీనిపై కేంద్ర నిఘా వర్గాల ఆరా..?

అమరావతి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రధాని పర్యటనను సైతం వైసీపీ తన ఫేక్ ప్రచారానికి వాడుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్య టన సందర్భంగా తాము ఆయనకు పలు అంశాలపై వినతిపత్రాలు ఇచ్చినట్లు వాటిపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు వైసీపీ నాయకులు తమ సోషల్ మీడియా యాక్టివిస్టుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఎటువంటి వినతి పత్రం ఇవ్వకుండానే వైద్య కళాశాలల ప్రైవేటీకర ణను నిలిపివేయాలని, వాల్మీ కులను ఎస్టీల్లో చేర్చాలని వైసీపీ తరఫున వినతి పత్రం ఇచ్చినట్లు ప్రచారం చేసుకుం టున్నారు. అధికారంలో ఉన్న 5 ఏళ్లలో వైసీపీ ఏనాడూ ప్రధాని పర్యటనకు ప్రొటో కాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని ఆహ్వానించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని కార్య క్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం వైసీపీ ప్రజాప్రతినిధులను సైతం ఆహ్వానిస్తుంది. దీనిపై కేంద్ర నిఘా వర్గాలు ఆరా తీసినట్లు సమాచారం.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 130, 139, 150 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 250.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 260.00 |

## పెదకోనేరులో దూకి మహిళ ఆత్మహత్య

మంగళగిరి సిటీ, అక్టో బరు 16 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి గండాల యపేటకు చెందిన కా మాక్షి (28) గురువారం ఉదయం కోనేరులో దూ కి ఆత్మహత్యకు పాల్ప డింది. ఇటీవల ఆమె భర్త, కుమారుడు అనారో గ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె తీవ్ర మా నసిక ఒత్తిడికి గురై ఉం టుందని భావిస్తున్నారు. మంగళగిరి అగ్నిమాపక సిబ్బంది కోనేరులోని మృతదేహాన్ని బయటకు తీశారు. పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.









## మాతృ సంస్థకు శాప్ చీఫ్ ఇంజనీర్ సిద్ధయ్య

అమరావతి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ ఇంజనీ ర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించిన, 'ఆడుదాం ఆంధ్రా'లో కీలకంగా వ్యవహ రించిన ఎం.సిద్ధయ్యను ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. కొన్నేళ్లుగా శాప్‌లో కీలకంగా వ్యవహరించిన ఆయనకు ఈ ఏడాది ఆగస్టు 5తోనే డిప్యుటే షన్ గడువు ముగిసింది. అయినా ఆయనను మరో ఏడాది కొనసాగించేందుకు క్రీడాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. అయితే దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం రావడంతో ప్రభుత్వం ఆయన డిప్యుటేషన్‌ను నిలిపివేసింది. ఆయనను మాతృ సంస్థకు పంపిస్తున్నట్లు క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ గురు వారం ఉత్తర్వులు జారీచేశారు. ఆర్ అండ్ బీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హోదాలో ఉన్న ఆయన వైసీపీ ప్రభుత్వ హయాంలో శాప్‌లోకి వచ్చారు. 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలను దగ్గరుండి నిర్వహించారు. ఆ సమయంలో ఆయనపై కూడా కొన్ని ఆరో పణలు వచ్చాయి.

## 56,640 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 53,310 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 56,640 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 11,920 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| నాన్ ఏసీ కామన్ వెరైటీ | | | ఆర్మూరు | 10000 | 12500 |
| 334 | 10000 | 15000 | ఏసీ కామన్ వెరైటీ | | |
| నెంబరు. 5 | 10000 | 14500 | 334 | 10500 | 15000 |
| 273 | 10500 | 13700 | నెంబరు. 5 | 10000 | 14800 |
| 341 | 10000 | 15500 | 341 | 10000 | 15600 |
| 4884 | ---- | ---- | 4884 | ---- | ---- |
| సూపర్ 10 | ---- | ---- | సూపర్ 10 | 10000 | 14700 |
| నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ | | | ఏసీ స్పెషల్ వెరైటీ | | |
| తేజ | 10000 | 15200 | తేజ | 10000 | 15000 |
| షార్క్-1 | ----- | ---- | బ్యాడిగి | 10000 | 15300 |
| బ్యాడిగి | 10500 | 15800 | దేవనూరు డీలక్స్ | 10500 | 14800 |
| దేవనూరు డీలక్స్ | 10000 | 14700 | తాలుకాయలు | 5000 | 8000 |

## బనకచర్ల పీఎఫ్‌ఆర్‌ను పరిశీలించండి

▸▸ కేంద్ర జలసంఘానికి కేఆర్‌ఎంబీ వినతి

అమరావతి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సమర్పించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం ముందస్తు సాధ్యాసాధ్యాల నివేది క(పీఎఫ్‌ఆర్)ను పరిశీలించాలని కేంద్ర జల సంఘాన్ని కృష్ణా నదీ యాజమాన్య సంస్థ (కేఆర్‌ఎంబీ) కోరింది. పీఎఫ్‌ఆర్ ప్రతిని గురువారం దానికి పంపింది. వాస్తవానికి.. ఆంధ్ర ప్రదేశ్ ఈ పీఎఫ్‌ఆర్‌ను జూన్‌లోనే సమర్పించగా.. జల సంఘం కొన్ని వివరణలు కోరింది. ప్రాజెక్టును గట్టిగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ.. ఇటీవల డీపీఆర్ తయారీకి ఏపీ టెండర్లు పిలవడంపై తాజాగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కృష్ణా బోర్డు బనకచర్ల పీఎఫ్‌ఆర్‌ను జలసంఘానికి పంపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉన్నత విద్యను అందరికీ చేరువ చేస్తాం

▸▸ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ విజయభాస్కర్ రావు

అమరావతి/ఏలూరు అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఓపెన్ యూనివ ర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్‌గా ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభా స్కర్ రావు గురువారం మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బాధ్య తలు స్వీకరించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ఓపెన్ యూనివర్సిటీ ద్వారా యువతకు ఉపయుక్తమైన కోర్సులు అందుబాటులోకి తెస్తామన్నారు. దూరవిద్య ద్వారా ఉన్నత విద్య ను చేరువ చేస్తామన్నారు. విశ్వవిద్యాలయం కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా రూపొం దించిన యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను రెండ్రోజుల్లోగా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. విద్యార్థులు నష్టపోకుండా డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లకు కొన్ని రోజుల్లో నో టిఫికేషన్ విడుదల చేస్తామని, నవంబర్ నుంచే విద్యా సంవత్సరం ప్రారంభిస్తామ న్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. మండలి వైస్ చైర్‌పర్సన్-2 రత్నశీల మణి, కార్యదర్శి బి.తిరుపతిరావు, జాయింట్ సెక్రటరీ కృష్ణమూర్తి, ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డీ వెలగ జోషి పాల్గొన్నారు.

## ఏపీలో పాలియేటివ్ కేర్ కోర్సు

▸▸ హోమీ బాబా ఆస్పత్రిలో సీట్లకు అనుమతి: మంత్రి సత్యకుమార్

అమరావతి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి ఉపశ మనం కలిగించేలా ప్రత్యేక చికిత్స అందించే పాలియేటివ్ కేర్ విభాగంలో పీజీ కోర్సుకు అనుమతించినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం తెలి పారు. ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశాఖపట్నం లోని హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రి ముందుకు రావడంతో చికిత్సా కేంద్రానికి ఆమోదం తెలిపామని చెప్పారు. దీతో రాష్ట్రంలో తొలిసారిగా పాలియేటివ్ కేర్ (ఉపశమన కోర్సు లేదా సహాయక సంరక్షణ కోర్సు) పీజీ కోర్సు ప్రారంభంకానుందని పేర్కొన్నారు. నాలుగు పీజీ సీట్లతో ప్రవేశాలు జరుగుతాయన్నారు.

## డాక్టర్ సాంబయ్యకు రైతునేస్తం పురస్కారం

గుంటూరు సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్ జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ ఇంజనీరింగ్ ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ అంగిరేకుల సాంబయ్య రైతునేస్తం-25 పురస్కారానికి ఎంపికయ్యారు. వ్యవసాయ రంగం యంత్రీకరణలో భాగంగా డ్రోన్ల వినియోగంపై ఎనలేని కృషి చేసినందుకు ఈ పురస్కారం దక్కింది. అక్టోబరు 26న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నుంచి డాక్టర్ సాంబయ్య ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

గుంటూరు(తూర్పు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. తొలుత శిబిరాన్ని డీఆర్వో షేక్ ఖాజావలి ప్రారంభించి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దాదాపు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు లూర్దురెడ్డి, పి.నాగరాజు, సంపత్‌కుమార్, సుబ్బారావు, నాగేంద్రం, మురళీ పాల్గొన్నారు.

## నగరంలో నేడు శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి

గుంటూరు (విద్య), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నగరంలో పది ప్రాంతాల్లో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి నిర్వహిస్తున్నట్లు శ్రీకృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ నాయకుడు ఎస్.రామకృష్ణ గురువారం తెలిపారు. నగరంలోని గుజ్జనగుండ్ల, కలెక్టరేట్, చుట్టుగుంట, హిందూ కాలేజ్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, లాడ్జి సెంటర్, ఎన్టీఆర్ స్టేడియం, గోరంట్ల రంగా విగ్రహం వద్ద, నాజ్ సెంటర్, ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి కాపు బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు, ప్రజానీకంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, టీచర్లు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## రాజకీయ చైతన్య తరగతులను జయప్రదం చేయండి

గుంటూరు (తూర్పు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నెల్లూరు, జక్కా వెంకయ్య భవనంలో నవంబరు 1 నుంచి జరిగే రజక వృత్తిదారుల రాజకీయ చైతన్య తరగతులను జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి బొజ్జ సుబ్బారావు పిలుపునిచ్చారు. పాతగుంటూరు, సీఐటీయూ కార్యాలయంలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో దోబీ వాషింగ్ కాంట్రాక్టులను రజకేతరులు స్వాధీనపరచుకుంటున్నారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికై ఈ తరగతులు దోహదపడతాయని చెప్పారు. ఈ తరగతులలో రజక ఉద్యోగ, కార్మిక, వృత్తిదారులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వెంపాటి చిన్నకొండయ్య, ఫణిదపు కోటేశ్వరరావు, లంక కైలాసం, సాంబశివరావు, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాజేంద్ర షా కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26 పంట సంవత్సరంలో సీసీఐకి మద్దతు ధరతో పత్తి విక్రయాలకు 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్‌లో నమోదు కావాలన్నారు. మద్దతు ధరకు విక్రయానికి యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థుల అభ్యున్నతికి వర్క్‌షాప్‌లు దోహదం

గుంటూరు(విద్య), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల, అధ్యాపకుల అభ్యున్నతికి వర్క్‌షాప్‌లు దోహదం చేస్తాయని కేహెచ్‌ఐటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి అన్నారు. గురువారం చౌడవరం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఎక్స్ప్లొరెటరీ డేటా ఎనాలసిస్ విత్ పైథాన్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి.రాజీవ్ జడ్సన్, ఎక్సెల్ఆర్ ఎడ్యుకేట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు లక్ష్మణరావు, శ్రీనివాస్, అధ్యాపకులు కె.నాగేశ్వరరావు, డాక్టర్ ఏ.శ్రీనివాసరావు, చుక్క శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్స్‌తో పడిపోయిన మహిళ ఒంటిపై నగలు, నగదు అపహరణ

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఫిట్స్‌తో పడిపోయిన ఓ మహిళ ఒంటిపై నగలు, నగదు అపహరించిన ఘటన చుట్టుగుంట సమీపంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్ వద్ద జరిగింది. వినుకొండకు చెందిన లక్కిరెడ్డి శ్రీదేవి తనకు తెలిసిన వారు రూ.4 వేలు ఇవ్వాల్సి ఉండటంతో ఆ డబ్బు కోసం ఈ నెల 14న గుంటూరు వచ్చింది. మార్కెట్ సెంటర్‌లో అతని వద్ద డబ్బు తీసుకొని తిరిగి వినుకొండ వెళ్లేందుకు బయల్దేరింది. నడుచుకుంటూ చుట్టుగుంట వైపు వెళ్తుండగా ఆమెకు ఫిట్స్‌వచ్చి కిందపడింది. ఆ తరువాత లేచి చూసేసరికి మెడలోని 29గ్రాముల బంగారుగొలుసు, రూ.4వేల నగదు కనిపించలేదు. వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయడంతో వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సంజీవయ్యనగర్‌లో వివాహిత అదృశ్యం

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): సంజీవయ్య నగర్ ఒకటో లైన్‌కు చెందిన జల్లి ఆదిలక్ష్మి (26) అనే వివాహిత అదృశ్యమైంది. ఆదిలక్ష్మికి 2016లో నాగరాజుతో వివాహం జరిగింది. వారికి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. వారి మధ్య ఎటువంటి కలహాలు లేవని, అయితే 15వ తేదీన ఆదిలక్ష్మి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయింది. చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ తెలియరాలేదు. ఆమె భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొత్తూరు సమీపంలో దోపిడీ దొంగల బీభత్సం

● మహిళా టీచర్‌పై దాడి చేసి చోరీ

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట జాతీయ రహదారి పొత్తూరు గ్రామ సమీపంలో దారిదోపిడీ దొంగల బీభత్సం ఆలస్యంగా వెలుగు చూసింది. నగరంలోని ఓ ఎయిడెడ్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్న సునీత అనే మహిళ గత మంగళవారం సాయంత్రం ఆటోలో ఇంటికి వెళ్తూ పొత్తూరు వద్ద జాతీయ రహదారిపై ఆటోదిగారు. అక్కడ నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్లే క్రమంలో ద్విచక్రవాహనంపై వచ్చిన ఇరువురు ఆగంతకులు ఆమెపై దాడికి పాల్పడి చంపుతామని బెదిరించి ఉంగరాన్ని, ఆమె చేతిలోని సెల్ ఫోను, బ్యాగును గుంజుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమీపంలోని అపార్ట్‌మెంట్ల వద్ద ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలలో దోపిడీకి పాల్పడిన ఇరువురు నిందితుల ఆనవాళ్లు స్పష్టంగా కనిపించాయి. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## సీఎం చంద్రబాబు కృషితోనే విశాఖలో గూగుల్

● ఎమ్మెల్సీ ఆలపాటి

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు అవిరళ కృషి ఫలితంగానే విశాఖలో గూగుల్ ఏఐ హబ్ సాధ్యమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో డిసెంబరు 13న గుంటూరు హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఆలపాటి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. బ్రాహ్మణ నిరుద్యోగ



పోస్టర్‌లు విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, బోనబోయిన, సతీష్‌శర్మ

యువతకు మంచి అవకాశాలు కల్పించేందుకు సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. క్యూఆర్ కోడ్ ద్వారా జాబ్ మేళాలో రిజిస్టర్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కోనూరు సతీష్‌శర్మ, సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పులిపాక ప్రసాద్, జాబ్ మేళా మెంబర్‌లు కొప్పర్తి సీతారమేశ్, మంచికంటి దివాకర్, జిల్లా అధ్యక్షులు లలిత శాస్త్రీ, కార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి యేటూరి చక్రధర్, మాటేటి నాగరాజు, మాదిరాజు తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ మక్కెన, సీఈవో అజయ్‌కిషోర్ తదితరులు

## రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి

● డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సహకార బ్యాంకుల్లో రుణాల రికవరీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సూచించారు. గుంటూరు బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకార భవన్‌లో ఉమ్మడి జిల్లా పరిధిలోని సహకార బ్యాంకు మేనేజర్లతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు బ్రాంచ్‌ల వారీగా రుణాలు, బకాయిలు, డిపాజిట్‌లు, లాభనష్టాల వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మక్కెన మాట్లాడుతూ, రైతులకు రుణాల మంజూరులో జాప్యం చేయవద్దన్నారు. అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలని, నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. అలానే బ్యాంకుల్లో డిపాజిట్‌లను పెంచి బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో బ్యాంకు సీఈవో అజయ్ కిషోర్, జీఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ మహాసభ చరిత్రాత్మకం

● డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబునాయుడు

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ మహాసభ చరిత్రాత్మకమని డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు అన్నారు. ప్రధాని మోదీ రూ. 13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రారంభోత్సవాలు చేయటం కూటమి ప్రభుత్వ అభివృద్ధికి నిదర్శనమని చెప్పారు. సభలో మోదీ, చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారన్నారు.

## పెట్టుబడి వ్యయం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలి

● కలెక్టర్ అన్సారియా

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, పాడి పరిశ్రమ రంగాల్లోని రైతులు పెట్టుబడి వ్యయం తగ్గించేలా వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులకు సూచించారు. గురువారం కలక్టరేట్‌లో ఆమె వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మైక్రో ఇరిగేషన్‌శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఆయా పంటల సాగు, దిగుబడి, వివిధ సంక్షేమ పథకాలు, రాయితీ తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇదే విధంగా పశు సంవర్ధకశాఖ ద్వారా పశువులకు అందిస్తున్న పశుగ్రాసం వివరాలు, వైద్య సేవలు, పాడి పరిశ్రమ ద్వారా రైతులు పొందుతున్న ఆదాయ వివరాలను పశు సంవర్ధక శాఖాధికారులు నివేదించారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ ద్వారా రాయితీతో రైతులకు అందించిన స్ప్రింక్లర్లు, డ్రిప్ యూనిట్ల వివరాలను ఏపీఎంఐపీ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు స్పష్టమైన అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జేడీ సత్యనారాయణ, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వజ్రశ్రీ పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో వాహనదారులకు లాభం

● తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు(తూర్పు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నూతన జీఎస్టీ ధరలతో వాహనదారులకు మరింత లాభం చేకూరుతుందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ అన్నారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో డీటీసీ సీతారామిరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన జీ ఎస్టీ 2.0-సూపర్ పొదుపు ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, జీఎస్టీతో తగ్గుతున్న ధరలపై ప్రజ లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అ నంతరం సీతారామిరెడ్డి మాట్లాడుతూ, నూతన జీఎస్టీ విధానంలో వాహనాల ధరలు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, విడిభాగాల ధరలు తగ్గాయని చెప్పా రు. దుకాణదారులు పాత, కొత్త ధరల బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీవో కె.శ్రీహరి, వాహన తనిఖీ అధికారులు విజయసారథి, కె. మల్లేశ్వరీ, సౌజన్య, పయినీర్



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్, డీటీసీ సీతారామిరెడ్డి తదితరులు

ఆటోవరల్డ్ ఎండీ జి.చక్రధర్, వాహన డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

### మాయాబజార్ అభివృద్ధికి కృషి

గుంటూరు: మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. డిప్యూటీ మేయర్ సజీల, సీఐ అశోక్‌తో కలిసి గురువారం ఆయన నియోజకవర్గంలోని ఆటోనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక ఆక్రమణలు తొలగించాలని వ్యాపారులను నసీర్ కోరారు. ఈ పర్యటనలో కూటమి, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని గుంటూరు డివిజనల్ రైల్వే మెడికల్ విభాగం అధికారులు సూచించారు. సీపీఆర్ అవగాహన వారోత్సవంలో భాగంగా గురువారం పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో సీపీఆర్‌పై ప్రదర్శన జరిగింది. ఎవరైనా మనిషి హఠాత్తుగా గుండెనొప్పితో కూలిపోతే సీపీఆర్ మొదలుపెట్టాలని, 108కు ఫోన్ చేయాలని సూచించారు. ఐదు నుంచి ఆరు సెంటీమీటర్లు లోపలికి ఒత్తుతూ నిమిషానికి 100 నుంచి 120 సార్లు చేయాలన్నారు.

## వైభవంగా శ్రీ వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీ వ్యాసాశ్రమ శతజయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్టు పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి తెలిపారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 20 నుంచి 26 వరకు జరిగే ఉత్సవాల్లో పీఠాధిపతులు, దేశ, విదేశాల్లో ఉన్న భక్తులు పాల్గొంటారని వివరించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి స్వామి వారు అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, అతిథులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరులో క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ప్రాపర్టీ షో

● బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రేరా చైర్మన్ శివారెడ్డి, ఇతర నాయకులు

గుంటూరుకార్పొరేషన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ప్రాపర్టీ షోను డిసెంబరు 12,13,14వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రేరా చైర్మన్ ఆరే శివారెడ్డి తెలిపారు. గురువారం రేరా సభ్యుడు దామచర్ల శ్రీనివాసరావు, గుంటూరు అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాసయాదవ్, క్రెడాయ్ ఏపీ మాజీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి తదితరుల చేతులమీదుగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరే శివారెడ్డి మాట్లాడుతూ, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ఈ ప్రాపర్టీ షో దోహదపడుతుందన్నారు. క్రెడాయ్ గుంటూరు చాప్టర్ వారు వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలందిస్తున్నారని చెప్పారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియమ నిబంధనలకు అనుకూలంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఏదైనా ఇబ్బందులుంటే తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బోనబోయిన శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ, వేయి గజాల లోపు అపార్ట్‌మెంట్ నిర్మించే బిల్డర్‌కు రేరా రిజిస్ట్రేషన్ లేకుండా చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో క్రెడాయ్ జాయింట్ సెక్రెటరీ, ప్రాపర్టీ షో కన్వీనర్ వినోద్ రెడ్డి, చైర్మన్ ఆరుమల్ల సతీష్ రెడ్డి, ప్రెసిడెంట్ మామిడి రాము, కార్యదర్శి సాంబశివరెడ్డి, ట్రెజరర్ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీపీపీ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

● పౌర సంస్థల విజ్ఞప్తి

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యకళాశాలలను పీపీపీ విధానంలోకి మార్చడాన్ని నిరసిస్తూ ఈ నెల 19న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పౌరసంస్థల ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. గుంటూరు జనచైతన్య వేదిక హాలులో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటుపరం చేయడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.




పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, లక్ష్మణ్‌రెడ్డి, డాక్టర్ ఆలా తదితరులు

కార్యక్రమంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు పాటిబండ్ల కోటేశ్వరరావు, షిఖా సురేష్, సాధు మాల్యాద్రి, నల్లమోతు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ బృంద దాడుల్లో కిలో గంజాయి స్వాధీనం

● నలుగురు జూదరుల అరెస్ట్

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలోని పంజాబీ దాబా వద్ద గంజాయి అక్రమసరఫరా అవుతుందని అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం నిర్వహించిన దాడుల్లో కేజీ గంజాయి, 3 సెల్‌ఫోన్లు పట్టుబడ్డాయి. గంజాయిని స్వాధీనం చేసుకొని, దాన్ని రవాణా చేస్తున్న గుంజి మోహన్, వీర్ల వెంక ట చిన్నలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొత్తూరు శివారు వెంచర్లో పేకాడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ బృందం దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకుంది. వారినుంచి 3 సెల్‌ఫోన్లను, మూడు ద్విచక్రవాహనాలను, రూ.8,400 నగదును స్వాధీనం చేసుకుంది. పట్టుబడిన వారిలో చాట్ల జయరాజు, యేసుపోగు మురళి, చాట్ల దానియేలు, రసూల్ తదితరులు ఉన్నారు.

## అభ్యుదయ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ నియామకాలు



క్యాంపస్ ఇంటర్వ్యూలో పాల్గొన్న విద్యార్థినులు

గుంటూరు (విద్య) అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అద్వైత్ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 120 మంది విద్యార్థినిలు ఇంటర్వ్యూలకు హాజరుకాగా వారిలో 80మంది అర్హత సాధించారని డైరెక్టర్ బీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు.



## మెప్మాలో లోపించిన పారదర్శకత

● ఎమ్మెల్యే మాధవి



మెప్మా అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మెప్మా వ్యవస్థలో డేటా పారదర్శకత పూర్తిగా లోపించిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ కార్యాలయంలో గురువారం ఆమె మెప్మా అధికారులతో సమీక్షిస్తూ మెప్మాలోఅన్ని స్థాయిల్లో పారదర్శకత ఉండాలన్నారు. ప్రతి సీఈవో, ఆర్పీతో, ప్రతి ఆర్పీ తమ పరిధిలోని గ్రూపులతో క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటుచేసి.. ఆ సమావేశాల మినిట్స్‌ను నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదించాలన్నారు. బ్యాంకులు, సీఈవోలు, సీఎంవోలు వంటి అన్నిస్థాయిల్లో పారదర్శకత లేకుండా జరిగే అక్రమాలపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కిందిస్థాయిలోని మెప్మా సిబ్బంది పనిచేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రుణం మంజూరు, సభ్యుల పంపిణీ సమయంలో సంబంధిత డివిజన్ ప్రెసిడెంట్లను, ప్రజా ప్రతినిధులను పాల్గొనేటట్లు చూడాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి సూచించారు.

## 23 లోపు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరుకార్పొరేషన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లే-అవుట్లు, ప్లాట్లను ఈ నెల 23వ తేదీలోపు లే-అవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. చేసుకోని వాటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సచివాలయం పరిధిలోనే అనధికార నిర్మాణాల లిస్టును సిద్ధం చేసుకొని, వాటికి నిర్దేశిత గడువులోగా నోటీసులు ఇవ్వాలని చెప్పారు. బీపీఎస్ చట్ట పరిధిలోకి వచ్చేవాటి లిస్టు వేరు చేసి, గైడ్‌లైన్స్ వచ్చిన అనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార హోర్డింగ్స్‌ను తక్షణం తొలగించాలన్నారు. శారదాకాలనీ రోడ్ విస్తరణలో ఆర్డీపీ మేరకు ఇళ్ల నష్టపోతున్నవారికి పరిహార చెక్‌లు ఇచ్చామని, వాటిని దీపావళి అనంతరం తొలగించాలని ఏసిపీని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీలు, టీపీఎస్‌లు, టీపీబీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇద్దరు వార్డ్ సచివాలయ ప్లానింగ్‌కార్యదర్శులు సస్పెండ్‌చేసినట్లు ఆయన తెలిపారు.

## చలపతి విద్యార్థుల రీమేక్ పాట విడుదల



రీమేక్ చేసిన సినిమా పాట పోస్టర్‌ని ఆవిష్కరిస్తున్న శ్రీధర్ శర్మ

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): చలపతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మజాక చిత్రంలోని బేబీ మా పాటని రీమేక్ చేసిన పాటను ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ విడుదల చేశారు. గురువారం బ్రాడీపేటలోని ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో రీమేక్ పాట విడుదల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ శర్మ మాట్లాడుతూ, ఈ పాటలో చలపతి విద్యార్థులు నటన, పాట చిత్రీకరణ, ఎడిటింగ్, ప్రొడక్షన్ సహా అన్ని ప్రక్రియలను వారే నిర్వహించి తమ ప్రతిభను చాటారని కొనియాడారు. ఈ పాట చిత్రీకరణకు నంద్యాభార్గవ్ (బన్నీ), కె.సిసింద్రీ దర్శకత్వం వహించి నిర్మాతలుగా వ్యవహరించగా, జాహ్నవి, కిట్టు కొరియోగ్రఫీ చేశారని, ఎం.మారుతి, అఖిల్ తదితరులు నటించారని చెప్పారు. కార్యక్రమంలో చిలుమూరు ఫణి, సీహెచ్ సుధీర్, మోదుకూరు అఖిల్, ఫణి, వంశి మంజునాథ్, సాయికుమార్ పాల్గొన్నారు.


ప్రధాని సభలో ముస్లిం మహిళలు


సభకు బస్సులు ఇలా...


మోదీతో చంద్రబాబు, పవన్







# నమో..జోష్

'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరిట కర్నూలులో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆయన తిరిగి కర్నూలుకు చేరుకున్నారు. ప్రధానితో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ రావడంతో కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సభాప్రాంగణం నిండిపోయింది. ఓర్వకల్లు మండలం కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి పక్కన నన్నూరు రాగమయూరి వెంచర్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని సభకు దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు తరలివచ్చారు. వేలాది వాహనాల్లో తరలి రావడంతో కర్నూలు కిక్కిరిసిపోయింది. ఇక సభావేదిక వద్ద తెలుగుదేశం పార్టీ యువత కదనోత్సాహం... జనసైనికుల ఆనందం.. బీజేపీ శ్రేణుల కోలాహలం.. వెరసి ప్రధాని సభ సూపర్ సక్సెస్ అయింది.

- కర్నూలు (ఆంధ్రజ్యోతి)


సభలో ఉప్పొంగిన దేశభక్తి


సభలో టీడీపీ మహిళా నేతలు




శివాజీ స్ఫూర్తి కేంద్రంలో మోదీ




పొలాల వెంబడి పరుగులు

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మరింత మేలు

● కలెక్టర్ తమీమ్ అన్సారియా ● గుంటూరులో తగ్గింపు ధరలపై ఎగ్జిబిషన్, సేల్ ప్రారంభం

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా కుదించిన పన్ను శ్లాబులతో ప్రజలకు మరింత మేలు కలుగుతుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గుంటూరులోని ఏసీ కళాశాల ఆడిటోరియం హాల్లో జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, కమిషనర్ పులి శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహన కార్యక్రమాలను మన రాష్ట్రంలోనే నిర్వహించేలా సీఎం నిర్ణయించడం సంతోషదాయకమన్నారు. సచివాలయ స్థాయి నుంచి ఈ కార్యక్రమాలు జరిగాయన్నారు. రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు తదితర అన్ని శాఖల క్షేత్ర స్థాయిలో నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు స్లాబ్‌లుగా ఉన్న జీఎస్టీని రెండు స్లాబ్‌లుగా తగ్గించిందని చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.8వేల కోట్ల నష్టం వస్తున్నప్పటికీ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. ప్రతి కుటుం బానికి నెలకు రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ధరలు తగ్గలేదని ఫిర్యాదులు రాకూడదని వ్యాపార వర్గాలకు సూచించారు. ఫిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ గీతామాధురి మాట్లా డుతూ ప్రతి వస్తువుపై జీఎస్టీ ధరల తగ్గుదల గమనించాలని ప్రజలను కోరారు. ధరలపై అనుమానాలున్నా వెంటనే ఫిర్యాదు చేయవచ్చని తెలి పారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జీఎస్టీ సహాయ కమిషనర్ ఆర్.అనసూయ, మల్లికార్జునరావు, కార్పొరేటర్ సమత, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయలక్ష్మి, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.


ఏసీ కళాశాల ఆడిటోరియం ప్రాంగణంలో ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

### 19 వరకు ప్రదర్శన....అమ్మకాలు

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్‌లో భాగంగా ఏసీ కళాశాల ఆడిటోరియంలో గురువారం నుంచి 19వ తేదీ వరకు ప్రదర్శన, అమ్మకాలు జరుగనున్నాయి. ఉత్సవ్ ప్రత్యేక లోగో తయారు చేశారు. పచ్చళ్ళు, పొడులతో సహా గృహోపకరణాలు, క్రీడా పరికరాలు, జిమ్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు, ట్రాక్టర్లు తదితర దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేశారు. గుంటూరుకు చెందిన అక్షయ గో నిధి సంస్థ ఏర్పాటు చేసిన ప్రకృతి సహిత సామగ్రి పలువురిని ఆకర్షించింది.

# రూపాయికే.. ఇంటి ప్లాను

పేద, మధ్య తరగతికి వెసులుబాటు

అవగాహనపై అధికారుల నిర్లక్ష్యం

**పట్టణాలు, నగరాల్లో పేద, మధ్య తరగతి ప్రజలు సొంతింటి కల సాకారం చేసుకునేందుకు.. కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇంటి నిర్మాణ ప్లాను కోసం కాళ్లరిగేలా తిరగనవసరం లేకుండా.. వివిధ అనామక ఖర్చుల కింద రూ.వేలల్లో భరించాల్సిన అవసరం లేకుండా.. విముక్తి కల్పించింది. 50 చదరపు మీటర్ల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనేందుకు చెల్లించాల్సిన ప్లాన్ రుసుం ఎత్తి వేసింది. రూపాయి చెల్లిస్తే అనుమతులు మంజూరు చేసేలా పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లి పట్టణంలో 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మూడు నాలుగు వందలకు పైగా పక్కా గృహాలు ఉన్నాయి.**

సత్తెనపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇంటి నిర్మాణదారుడు ప్లాన్ కోసం ఆన్‌లైన్‌లో స్థలం, పత్రాలు, ఆధార్ కార్డు, లింకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు, ఈసీ, మార్కెట్ విలువ, అఫిడవిట్, ఇతర వివరాలను నమోదు చేయాలి. అనంతరం రూపాయి చెల్లిస్తే పురపాలక సంఘం ప్రణాళిక విభాగంలో అధికారులు వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

### గత ప్రభుత్వంలో చార్జీల మోత

గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటి నిర్మాణ అనుమతి రుసుం, దరఖాస్తు చార్జీలు, ట్రీ గార్డు, ఇంకుడు గుంత, ఆ ప్రాంత అభివృద్ధి చార్జీల పేరుతో రూ.15వేలు నుంచి రూ.20వేల వరకు వసూలు చేసే వారు. ఇంటికి 30 అడుగుల రహదారి ఉంటేనే ప్లాన్‌కు అనుమతి లభించేది. లేకుంటే తన స్థలంలోని 30 అడుగులను ఆయా పురపాలక సంఘానికి దాఖలు పరుస్తూ తన సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయిస్తే ప్లాన్ మంజూరు చేసే వారు. కూటమి ప్రభుత్వం నిబంధనలను సవరించింది.

### నిస్తేజం వీడేదెన్నడూ?

ఐతే ఈ పథకం అమలు ప్రారంభించి కొద్ది నెలలు అవుతుంది. అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించక పోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది. దీని పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన లేదు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దీని పై ప్రచారం చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


సత్తెనపల్లి ఏరియల్ వ్యూ

# నకిలీ మద్యం గుట్టు ఇక రట్టు!

● మందుబాబుల చేతిలో మద్యం వివరాలు
● మొబైల్ యాప్‌తో అసత్య ప్రచారాలకు ప్రభుత్వం చెక్


ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌పై మద్యం షాపు నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ విజయకుమార్

సత్తెనపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములకల చెరువులో కల్తీ మద్యం తీగ లాగితే రాష్ట్రమంతా కదలింది. నకిలీ మద్యం గుట్టు విప్పేందుకు ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను తీసుకు వచ్చింది. మద్యం బాటిల్‌పై క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అసలా?, నకిలా అనేది గుర్తించవచ్చు. ఈ యాప్ గురించి సత్తెనపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బార్, వైన్ షాపుల వ్యాపారులకు ఎక్సైజ్ సీఐ విజయకుమార్ అవగాహన కల్పించారు. కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు, మరో వైపు లిక్కర్ షాపులు, బార్ల వద్ద నాణ్యమైన మద్యం విక్రయాలకు ఈ యాప్ దోహద పడుతుంది. మద్యం బాటిల్స్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయించాలి.

### యాప్‌ను ఇలా వాడాలి

సెల్ ఫోన్‌లోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేశాక రెండు ఎంపికలు కన్పిస్తాయి. ఒకటి వినియోగ దారుల కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వాహకుల కోసం. వినియోగ దారుడు ఐఎంఎల్ లిక్కర్ బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. ఆ తర్వాత వెరిఫై ప్రొడక్ట్‌ను ఎంపిక చేయగానే మద్యం బాటిల్ పై ఉన్న బ్యాచ్ నంబరు, ఎక్కడ తయారైంది.. ఎటు నుంచి వచ్చింది.. బ్రాండ్ పేరు, ధర వివరాలన్నీ స్కాన్ పై డిస్‌ప్లే అవుతుంది. ఒక వేళ అది నకిలీ మద్యం అయితే డిటెయిల్స్ నాట్ ఫౌండ్ కన్పిస్తుంది. ఈ యాప్‌లోని సమాచారం జిల్లా కేంద్రంలోని అధికారులకు, రాష్ట్రస్థాయి అధికారుల డేటా బేస్‌కు వెళ్తుంది.

### ఇకపై అబద్ధపు ప్రచారం చేయలేరు

ఇకపై మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహలు, వదంతులు సృష్టించ లేరు. ప్రభుత్వం, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌పై అబద్ధాలు ప్రచారం చేసే అవకాశాలు ఉండవు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అసలు మద్యం కొనుగోలు చేయాలి. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవు.

**పీ విజయకుమార్, ఎక్సైజ్ సీఐ, సత్తెనపల్లి**

## పెదకాకాని శివాలయంలో..

# కార్తీక మాస ఏర్పాట్లు

పెదకాకాని, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా శైవక్షేత్రాల్లో అత్యంత ప్రసిద్ధిగాంచిన పెదకాకాని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి నవంబరు 20 వరకు కార్తీక మాస పూజలు జరుగుతాయని ఆలయ ఉప కమిషనర్ జి.లీలాకుమార్ గురువారం తెలిపారు. స్వామి వారికి కార్తీక మాసంలో.. ఉదయం 8.30 నుంచి సాయంత్రం 7 గంటల వరకు రుద్రాభిషేకాలు, చండీ హోమం, అష్టోత్తర తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిత్య పరోక్షసేవ అభిషేక పథకానికి భక్తులు రూ.1,000 చెల్లించి పాల్గొనవచ్చన్నారు. కార్తీక మాసం అనంతరం స్వామి వారి ప్రసాదం పోస్టు ద్వారా భక్తుల చిరునామాకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆది, సోమ వారాల్లో.. పౌర్ణమి రోజు మినహా ప్రత్యేక క్యూలైను ద్వారా స్వామి వారి దర్శనానికి అనుమతి స్తామని ఆలయ ఉప కమిషనరు లీలాకుమార్ తెలిపారు. ప్రత్యేక క్యూలైన్లు, శానిటేషన్, పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామ పంచాయతీ తదితర శాఖల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


ప్రత్యేక అలంకరణలో పెదకాకాని మల్లేశ్వర స్వామి

## నిర్దేశిత లక్ష్యాలను

# చేరుకోవాలి

● రాజధానిలో ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి పర్యటన


తుళ్లూరు, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి ఇంజనీరింగ్, గుత్తేదారులను ఆదేశించారు. గురువారం సీడ్ యాక్సెస్ రోడ్డు పొడిగింపు పనులను ఉండవల్లి వద్ద ఆయన పరిశీలించారు. కృష్ణా వెస్ట్రన్ కెనాల్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఎన్‌సీసీ సంస్థ ప్రతినిధులకు సూచించారు. పెనుమాక వద్ద 190 ఎకరాల్లో ప్రారంభించిన రిజర్వాయర్ పనులను పరిశీలించారు. 0.1 టీఎంసీ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్‌లో కొండవీటివాగు, పాలవాగు ద్వారా వచ్చే నీటిని నిల్వ చేయనున్న నేపథ్యంలో.. శీఘ్రంగా అందుబాటులోనికి తీసుకురావాలని ఎంవీఆర్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అబ్బరాజుపాలెం, నేలపాడు వద్ద జరుగుతున్న జోన్ - 5డీ, జోన్ -3 ఎల్పీఎస్ లేఅవుట్ నిర్మాణాల పనులను పరిశీలించారు. ఎల్పీఎస్ లేఅవుట్లలో జరుగుతన్న అంతర్గతర రోడ్లు, డ్రెయినేజీ, బఫర్ జోన్ల వంటి ముఖ్యమైన మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ చీఫ్ ఇంజినీర్లు బి.నరసింహమూర్తి, సీహెచ్ ధనుంజయ, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


రైతుల ఎల్పీఎస్ లేవుట్‌లలో పనులను పరిశీలిస్తున్న ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి

# ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

● దిగువకు 36,250 క్యూసెక్కులు ● డెల్టా కాలువలకు 13,354 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారేజి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుండి 49,604 క్యూసెక్కుల వరద నీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యా రేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 36,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 7646 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5527 క్యూసెక్కులు వదులు తుండగా, గుంటూరు ఛానల్ కాలువకు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

## 1.0183 ఎంయూల

# విద్యుదుత్పత్తి

రెంటచింతల,అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన రెండు యూనిట్ల ద్వారా బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0183 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ,ఈఈలు సుబ్రహ్మణ్యం,నాగరాజులు చెప్పారు.ప్రాజెక్టుకు వున్న 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి 28,344 క్యూసెక్కులు,టేల్ రేస్ ఛానల్ ద్వారా 8591 క్యూసెక్కులు మొత్తంగా 36,935 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు.ఎగువన వున్న సాగర్ నుంచి 33,698 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు.రిజర్వాయర్‌లో 75.50 (పూర్తిస్థాయి) మీటర్లమేర నీరుండగా ఈ నీరు 7.080 టీఎంసీలకు సమానమన్నారు.

# మూతపడిన నాగార్జున సాగర్ క్రస్ట్‌గేట్లు

విజయపురిసౌత్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్లను మూసివేశారు. కాగా సాగర్ జలాశయం నీటిమట్టం 589.30 అడుగులు ఉంది. ఇది 309.95 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7852 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 34,713 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 53,805 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 53,805 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.



## గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలి

తుళ్లూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజారాజధాని అమరావతిలో రైతులు, రైతుకూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డేను నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని రైతులు, అమరావతి ప్రాంతవాసులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల సమస్యలను దీని ద్వారా సీఆర్డీఏ అధికారుల దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలకు లబ్ధి

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

మేడికొండూరు అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని సామాన్య ప్రజలందరికీ లబ్ధి చేకూర్చడానికి జీఎస్టీని తగ్గించారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. గుంటూరు రవాణాశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని పేరేచర్లలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం తగ్గిపోతుందని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికీ ప్రజలకు భారంగా ఉన్న జీఎస్టీని తగ్గించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని వెల్లడించారు.



పేరేచర్లలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండు స్లాబులుగా మార్చడం వల్ల సామాన్య ప్రజలకు అనేక వస్తువులు తక్కువ ధరకే లభిస్తున్నాయని చెప్పారు. కొన్ని రకాల నిత్యవసర వస్తువులపై జీఎస్టీని పూర్తిగా తొలగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు బేతపూడి విజయశేఖర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు పాములపాటి శివన్నారాయణ, ఫిరంగిపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్, టీడీపీ జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ అబ్దుల్ ఘని, మహిళా నాయకురాలు జానీ బేగం, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పాములపాటి శ్రీనివాస్, పేరేచర్ల మాజీ సర్పంచులు చిట్టినేని శ్యామసుందర్రావు, గడ్డం రాంబాబు, మందపాడు సొసైటీ అధ్యక్షుడు లింగిశెట్టి శివప్రసాద్, నాయకులు మల్లిపెద్ది రమేశ్, రజనీకృష్ణ పాల్గొన్నారు.

## పశ్చిమ డెల్టాకు 5,527 క్యూసెక్కుల నీటి విడుదల

దుగ్గిరాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 5,527 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 36,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి రేపల్లె కాల్వకు 1,122 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 201 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 211 క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 400 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## సీపీఆర్‌పై అవగాహన

తాడేపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర సిబ్బందికి కార్డియో పలమనరీ రెసిస్టేషన్ (సీపీఆర్)పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యుల బృందం, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శాంతకుమారి, అనూష, ఆయుర్వేద డాక్టర్ శ్రీధర్, హెల్త్ సూపర్ వైజర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వడ్డేశ్వరంలో గ్యార్మీ వేడుకలు

తాడేపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వడ్డేశ్వరంలో గ్యార్మీ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సయ్యద్ మాబు సుభాని గంధ మహోత్సవం గ్యార్మి జంట ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో తెలుగుయువత నాయకులు షేక్ నాగూర్‌వలి ఆధ్వర్యంలో 4వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ టీడీపీ నాయకులు వడ్డేశ్వరం గ్రామ అభివృద్ధి ప్రదాత కాట్రగడ్డ మధుసూదనరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, కాట్రగడ్డ మధుసూదనరావు, ఈపూరి కోటయ్య, కొల్లి మహేశ్, బొర్ర కృష్ణవందన, కళ్లం రాజశేఖర్‌రెడ్డి, శంకరశెట్టి పిచ్చయ్య, కనికళ్ల చిరంజీవి, రెంటపల్లి రాజేశ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ తప్పనిసరి

● ఎంఈవో కెన్నడీ

కాకుమాను, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్ కెన్నడీ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇటీవల అన్నపర్రు ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో జరిగిన ఫుడ్ పాయిజన్ నేపథ్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కెన్నడీ మాట్లాడుతూ, వివిధ శుభకార్యాలలో మిగిలిన ఆహారాన్ని ఎవరైన ఇస్తే వాటిని తీసుకోవద్దని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్న భోజనం వండే సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎండీఎం నిర్వాహకులకు సూచించారు. కుళ్ళిన కూరగాయలు, నిల్వ ఉన్న వంటనూనెను వాడొద్దని వారికి చెప్పారు. అలాగే ప్రతి రోజూ ఉపాధ్యాయులను కూడా విధిగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడానికి కేటాయించాలని హెచ్ఎంకు ఎంఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 55వేల విలువైన కుర్చీల వితరణ

తాడేపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామం అమరారెడ్డి నగర్‌లో నిర్మించిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరనారి అమరజీవి చిట్యాల ఐలమ్మ రజక కల్యాణ మండపానికి ఓలేటి అబద్దాలు, కనకమ్మ మనుమడు కొల్లిపర వాసు తన తల్లి కొల్లిపర మాచమ్మ జ్ఞాపకార్థం రూ.55వేల ఖరీదైన 100 కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా కొల్లిపర వాసును కల్యాణ మండపం నిర్వాహణ కమిటీ కన్వీనర్ వల్లభాపురం వెంకటేశ్వరరావు, సభ్యులు ఓలేటి శ్రీనివాసరావు, తుమ్మపూడి శివయ్య, ఉండవల్లి పార్థసారథి, వల్లభాపురం మస్తాన్‌రావు, ఓలేటి చెంచయ్య, మునిపల్లి సాంబశివరావు, కొండూరు వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు.

## నియోజవర్గ పాస్టర్ల డైరెక్టరీ ఆవిష్కరణ

తాడేపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధి ప్రకాష్‌నగర్ ఎలీమ్ ప్రార్థనా మందిరంలో గురువారం మంగళగిరి నియోజవర్గ పాస్టర్ల డైరెక్టరీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్లు సీహెచ్ జీవరత్నం, బి.రవిప్రకాష్, పి.తిమోతి, సీహెచ్ డేవిడ్ గాంధి, తదితరులు మాట్లాడుతూ, ఎంతో ప్రయాసతో నియోజవర్గం పాస్టర్ల వివరాలు సేకరించి వారి చర్చిల సమాచారం క్రోడీకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఎం జాన్‌పాల్, సీహెచ్ఎం భాస్కరరావు, ఏవీఎస్ మణి, ఎం.జీవరావు, కె.లాబాను, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు మంత్రి లోకేశ్ చేయూత

తాడేపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి కృష్ణానది వెంబడి వేట చేసుకొని జీవించే మత్స్యకారులకు మంత్రి నారా లోకేశ్ ఆసరాగా నిలిచారు. రెండు నెలలుగా కృష్ణానది వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గంగపుత్రులకు వేటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వారి జీవనోపాధికి ఇబ్బంది ఏర్పడింది. స్థానిక నాయకుల ద్వారా వారి ఇబ్బందులు తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపించారు. వాటిని గురువారం మత్స్యకార సొసైటి కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. 300 మత్స్యకార కుటుంబాలకు అరు రకాల నిత్యావసర సరకులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యను మంత్రి నారా లోకేశ్ స్వయంగా గుర్తించి వారికి వేట విరామ సాయం కింద సరకులు అందించారని గతంలో కూడా మత్స్యకారులకు వేట సాయం కింద రూ20వేలు సాయం చేశారని చెప్పారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాల కోసం సుస్థిరమైన మత్స్యరంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. మంత్రి లోకేశ్ చొరవతో నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడిబోయిన భాస్కర్, దానబోయిన సుందరరావయాదవ్, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, అన్నెం కుసుమ, ఓలేటి రాము, మేకా పుల్లారెడ్డి, కేళి వెంకటేశ్వరరావు, ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళి, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, పోతాబత్తిన శ్రీనివాసరావు, గాడి సాంబశివరావు, సైకం సాంబయ్య, సీహెచ్ రాంబాబు, అడపా నరేష్, తాలూరి శ్రీను, షేక్ నాగుల్, మీరా, షేక్ నాగుర్‌వలి, కంచర్ల శివప్రసాద్, ఊర్మిళ, రమణ, మౌళిక తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు మంత్రి లోకేశ్ పంపిన నిత్యావసరాలు అందిస్తున్న వల్లభనేని వెంకట్రావు

## చెరువులో నీటి కలుషితం..!

● చనిపోయి ఒడ్డుకు చేరుతున్న చేపలు

పెదనందిపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడు తాగునీటి చెరువులో నీరు కలుషితమైందనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువులో ఇప్పటికే నీరు రంగు మారిపోయి ఉండటం.. ఇప్పుడు చెరువులోని చేపలు చనిపోయి ఒడ్డుకువస్తుండడంతో వారి అనుమానానికి బలం చూకూరనట్లయింది. పెదనందిపాడు పంచాయతీ పరిధిలో సుమారు 15 వేల మంది జనాభా ఉన్నారు. వీరితో పాటు నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడకు వస్తుంటారు. సమారు 20 వేల మందికి ఇక్కడ తాగునీరు అందించాల్సి ఉంటుంది. అయితే కొంత కాలంగా ఇక్కడి చెరువులో నీరు కలుషితం అయిందనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు బలం చేకూరుస్తూ చెరువులో చేపలు చనిపోయి ఒడ్డుకు చేరుతున్నాయి. చెరువుకు ఆనుకొని పక్కనే పంచాయతీ కార్యాలయం ఉంది. చెరువులో అపరిశుభ్రమైన నీటిని, అందులో చనిపోతున్న చేపలను అధికారులు గమనించిన పాపాన పోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఊరు మొత్తం తాగునీటి విషయంలో గగ్గోలు పెడుతున్నా ఇంత వరకు అధికారులు చేపలు ఎందుకు చనిపోతున్నాయో తెలుసుకునే ప్రయత్నం మాత్రం చేయలేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు: ఏవో



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ఏవో సుబ్రహ్మణ్యం

పెదనందిపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో ఐ.సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని ఉప్పలపాడులో డీసీఎంఎస్ కేంద్రం వద్ద రైతులకు గురువారం ఎరువులు అందజేశారు. రైతులకు సొసైటీలు, రైతు సేవాకేంద్రాల ద్వారా ఎరువులు అందజేస్తామని చెప్పారు. రబీ సీజను ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎరువుల గురించి రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని అన్నారు. సకాలంలో ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, సరఫరా చేయనున్నట్లు ఏవో తెలిపారు.

## చలపతిలో మహిళల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

తాడికొండ(లాం) అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): లాం చలపతి ఫార్మసీ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియట్ మహిళల కబడ్డీ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ.ఆంజనేయులు కబడ్డీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్‌యూ పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 14 టీమ్‌లు పోటీలలో పాల్గొన్నాయని తెలిపారు. మొదటి రోజు 11 నాకౌట్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు చెప్పారు. రెండో రోజు లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పోటీలు ముగిసిన అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ కబడ్డి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సౌత్ జోన్, ఇంటర్ యూనివర్సిటీ కబడ్డి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. విశ్వవిద్యాలయం నియమించిన ఎంపిక కమిటీ సభ్యులు పోటీలను పరిశీలించి ఎంపిక చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు, టోర్నమెంట్ కోచ్‌లు, మేనేజర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ.ఆంజనేయులు

## విద్యార్థులు క్రమశిక్షణ, సేవా భావం అలవర్చుకోవాలి

● స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం.ఏడుకొండలు



బైడెన్ పాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏడుకొండలు తదితరులు

వట్టిచెరుకూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దేశ భక్తి, క్రమశిక్షణ, సేవా భావం అలవర్చు కోవాలని అందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లు ఎంతగానో దోహదపడతాయని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం.ఏడుకొండలు అన్నారు. మండలంలోని గారపాడు జడ్పీ హైస్కూల్లో బాలుర స్కౌట్స్ ట్రూపు బాలికల కోసం నూతనంగా గైడ్ కంపెనీ ఏర్పాటు కార్యక్రమాన్ని గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటులో భాగంగా కెప్టెన్ చందు పేరుతో స్కౌట్ ట్రూపును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. బాలురకు వ్యాయామ ఉపాధ్యాయుడు పి.వెంకయ్య ఆధ్వర్యంలో, బాలికల కోసం ఝాన్సీ లక్ష్మీబాయి గైడ్స్ కంపెనీ యూనిట్‌ను కె.సునీత ఆధ్వర్యంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. తొలుత జిల్లా గైడ్స్ వ్యవస్థాపకులు బైడెన్ పాల్ చిత్రపటానికి ఏడుకొండలు, హెచ్ఎం హనుమంతరావు నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు సీహెచ్ నాగేశ్వరరావు, సురేష్, గైడ్ కెప్టెన్ కె.సునీత, బజీద్ ఖాన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ప్రత్తిపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన దుప్పట్లను టీడీపీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామ ప్రసాద్ పంపిణీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులు చలికి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం దుప్పట్లను అందజేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రి సుబ్బారెడ్డి, భాగ్యారావు, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసు రోడ్డుపై గుంతలతో ఇక్కట్లు



సర్వీసు రోడ్డుపై గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

మంగళగిరి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం కాజా గ్రామ పరిధిలో జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి రాకపోకలు సాగించే సర్వీసు రోడ్డు గుంతల మయంగా మారింది. గ్రామం నుంచి టోల్‌గేటుకు చేరుకునే మార్గంలో ఏర్పడిన గుంతలు వర్షపు నీటితో నిండి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ప్రజలు గుంతలను గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారని, అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఆయా సమస్యలపై నేషనల్ హైవేస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని వాపోయారు.

## కృత్రిమ చేతుల పంపిణీ గొప్ప విషయం

● ఏపీ దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ రవి ప్రకాశ్‌రెడ్డి

మంగళగిరి సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం బృహత్తరమైన కార్యక్రమమని ఏపీ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము పేరిట స్థానిక వీటీజేఎం-ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నాలుగో విడత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. గురువారం 45 మంది దివ్యాంగులకు కృత్రిమ చేతులను అమర్చారు. ఈ సందర్భంగా మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో రవిప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసీ లిమిటెడ్ రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ ఆర్‌వీ రవి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, మంగళగిరి పూర్వ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు అందె మురళీమోహనరావు, గోలి శ్రీకాంత్, జొన్నాదుల బిక్షారావు, గోపాల్, సుందరయ్య, జవ్వాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రెగడ రాజశేఖర్, అనిల్ చక్రవర్తి

## పత్తిలో పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలి : వీరయ్య చౌదరి

ప్రత్తిపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో అధికంగా పురుగు మందులను వాడాల్సిన అవసరం లేదని కేంద్రీయ సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె.వీరయ్య చౌదరి అన్నారు. మండల పరిధిలోని గొట్టిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పంటలను పరిశీలించిన ఆయన అధిక తేమను గుర్తించారు. పచ్చదోమ అధికంగా ఉందన్నారు. వీటి నివారణ మార్గాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో, రైతులు పాల్గొన్నారు.

## కేరళ డీజీపీకి ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ సన్మానం

ఫిరంగిపురం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురంలోని శ్రీ వేణుగో పాల స్వామి దేవస్థానంలో గురువారం జరిగిన శ్రీనివాస కళ్యాణానికి కేరళ రాష్ట్ర డీజీపీ అజాద్ చంద్రశేఖర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ అజాద్‌ను తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ దుశ్శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమాలను అర్చకులు నారాయణం ప్రసాదాచార్య, వంశీ కృష్ణమాచార్యులు చేశారు. విద్యా ఉపాసకులు పీవీ గౌరీ శంకర్ గురూజీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగిన కల్యాణానికి అన్న ప్రసాద వితరణ మాజేటి లక్ష్మీనరసింహారావు చేశారు. అనంతరం దివ్య మాత విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు చేసిన కోలాటాలు, నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ పెద్ద అద్దెపల్లి సీతారామాంజనేయులు, గ్రామ పెద్దలు, ప్రజలు కల్యాణాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రసాదరావు, రిటైర్డు డీఆర్వో నాగబాబు, సీఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కేరళ డీజీపీ అజాద్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

## శాటిలైట్ ప్రయోగానికి కేఎల్‌యూ శ్రీకారం

● ఉపగ్రహ రూపకల్పన చేసిన కేఎల్‌యూ ఈసీఈ విద్యార్థులు



కేఎల్‌శాట్ పోస్టర్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

తాడేపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వినూత్నమైన పరిశోధనలతో ఎన్నో సృజనాత్మక ఆవిష్కరణలు చేపట్టిన కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు సరికొత్త పరిజ్ఞానం, ఆలోచనలతో శాటి లైట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. కేఎల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 34 మంది విద్యార్థులు రూపొందించిన 3 రకాల శాటిలైట్లను అక్టోబరు 18 శనివారం ఉదయం 5.30 నుంచి 8 గంటల మధ్యలో ప్రయోగించనున్నారు. భూమి నుంచి సుమారు 12 నుంచి 13 కిలోమీటర్ల ఎత్తులో ఉండి 800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ వాతావరణంలో వస్తున్న మార్పులను పరిశోధన చేయడానికి కేఎల్ శాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని ఆకాశంలోకి పంపిస్తున్నట్లు వర్సిటి వీసీ జి.పార్థసారధివర్మ తెలిపారు. ఏటీసీ విజయవాడ విమానాశ్రయం చెన్నైలోని ఏటీఎస్ కార్యాలయాల నుంచి నిరంతరం సమన్వయం చేసుకునేందుకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని చెప్పారు. లాంచ్ పాడ్‌గా గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. కేఎల్‌యూ రెండోసారి చిన్నతరహా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోందని చెప్పారు. ఈ మిషన్‌కు ఛీఫ్ ఆఫ్ ఆపరేషన్స్‌గా కె.శరత్‌కుమార్, ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా పూర్వ విద్యార్థుల విభాగ డైరెక్టర్ కేసీహెచ్ శ్రీకావ్య వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులు ఆరు నెలలు శ్రమించి ఈ ఉపగ్రహాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకు కేఈఎల్ఎఫ్ చైర్మన్ కోనేరు సత్యనారాయణ నిధులు సమకూర్చారని పార్థసారధివర్మ తెలిపారు. కాగా, సీఎం చంద్ర బాబునాయుడు బుధవారం కేఎల్‌శాట్ పోస్టర్‌ను విడుదల చేశారు.

## విద్యార్థులు సమాజంలో బాధ్యతగా ఉండాలి

● డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి



ఫ్రెషర్స్ డేను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, పెరుమాళ్ళు

వట్టిచెరుకూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమాజంలో బాధ్యతగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పాలిటెక్నిక్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని, అలాగే ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ మహిళలకు డిప్లమా, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఫార్మసీ వంటి అన్ని విభాగాలను కలిగిన ఏకైక విద్యా సంస్థ మలినేనిదేనన్నారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్లు డాక్టర్ పోపూరి రమేశ్‌బాబు, కిశోర్‌బాబు, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ అస్తవ్యస్తం

● కేసన శంకరరావు

మంగళగిరి సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ, గురుకుల పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని, ఫలితంగా అనేకచోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూతో పోషక విలువలతో కూడిన ఆహారం అందడం లేదన్నారు. సకాలంలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, యూనిఫాం అందలేదని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్లు, మంచాలు, పరుపులు, తాగునీరు వంటి సౌకర్యాలు లేవని చెప్పారు. వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలపై ఎన్నిమార్లు న్యాయస్థానాలు హెచ్చరించినా అధికారుల్లో మార్పు రావడం లేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లోని హాస్టళ్లు, గురుకులాలను పరిశీలించి వివరాలను రాష్ట్ర కార్యాలయానికి పంపాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, ప్రధానకార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షుడు పారేపల్లి మహేశ్, శివరాం బాబాజీ, అడపా శ్రీనివాసరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో స్వర్ణం సాధించిన రాధికకు అభినందన

మంగళగిరి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏపీ రాష్ట్ర క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో స్వర్ణం సాధించిన పెదవడ్లపూడి విజేత హైస్కూల్ విద్యార్థిని రాధికకు గురువారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్. రాధికను సన్మానించి రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని భావించి క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాధిక భవిష్యత్తులో మరింతగా రాణించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజేత హైస్కూల్ డైరెక్టర్ ఎస్.ఉమామహేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఇందిరాదేవి, విద్యాశాఖ అధికారి ఎన్.బాబు, తైక్వాండో కోచ్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థిని రాధికను అభినందిస్తున్న ఏఎంసీ చైర్మన్ కిరణ్‌చంద్ తదితరులు

# తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



## పరిపాలనాధికారిగా కిషోర్‌కుమార్


శరణు కిషోర్‌కుమార్

కొల్లిపర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పరిపాలనాధికారిగా శరణు కిషోర్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈయన రేపల్లె మండలంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై కొల్లిపర వచ్చారు. పదవీ బాధ్యతలు చేపట్టిన కిషోర్‌కుమార్‌ను ఎంపీపీ భీమవరపు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, సిబ్బంది అభినందించారు.

## 19న వైద్య శిబిరం

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : బుర్రిపాలెం రోడ్డులోని కళాకారుల సంఘ భవనంలో ఆదివారం వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ వాస్కులర్ హాస్పటల్ ఈ శిబిరాన్ని నిర్వహిస్తుందని క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు చెప్పారు. శిబిరం కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ శిబిరాన్ని పట్టణంతో పాటు డివిజన్‌లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈదర వెంకటపూర్ణచంద్, కన్నెగంటి మురళీకృష్ణ, పావులూరి రాంబాబు, జగదీశ్వరాంబ, ఈదర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు సుల్తానాబాద్‌లో విద్యుత్ నిలిపివేత

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తెనాలి 33కేవీ అంగలకుదురు 11కేవీ సబ్ స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా శుక్రవారం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏడీఈ బి.అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుల్తానాబాద్, సుందరయ్య కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తహసీల్దార్ తనిఖీ


తనిఖీల్లో పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ

చేబ్రోలు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండల పరిధిలోని సుద్ధపల్లి, శలపాడు శేకూరు, వడ్లమూడి, వేజెండ్ల, నారాకోడూరు, గొడవర్రు, చేబ్రోలు-1, చేబ్రోలు-2, చేబ్రోలు-3, చేబ్రోలు-4 రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.1792 (75కేజీల బస్తాకు) మేరకు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారి పి. ప్రియదర్శిని తెలిపారు. ట్రాక్టర్లకు జీపీఎస్ పరికరాలు అమర్చి వాటి ద్వారా ధాన్యం రవాణా చేయాలని వివరించారు. తేమ శాతం 17శాతం లోపే ఉండేలా పరీక్షించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి.మోహన్, రైతు సేవాసిబ్బంది ఎన్. అఖిల, సూర్యప్రకాశ్, ఎం.రత్నబాబు, కోటి లక్ష్మి, కే.విజయకుమార్, వి.మధుసూదన్‌రావు, ఎ.శ్రీలేఖ, సబీనాబేగం, టి.రమ్య తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ అధికారులతో సమావేశమైన మంత్రి నాదెండ్ల మనోహర్

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● అధికారులకు మంత్రి మనోహర్ ఆదేశం

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. బోసురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కౌన్సిల్ సమావేశాల్లో ఆమోదించిన అంశాలు తాలుకూ పనులు త్వరితగతిన కార్యాచరణలోకి రావాలన్నారు. కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులను త్వరగా చెల్లించాలని ఆలస్యం కావడం వలన పనులు చేయడానికి తగిన ఆర్థిక వనరులు లేకపోతే ఇబ్బందులు పడతారని చెప్పారు. అన్ని పనులను నాణ్యంగా చేయించాలని ఎక్కడా ఎలాంటి రాజీ పడదవద్దని సూచించారు. ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలను సమీక్షించారు. సమీక్షలో కమిషనర్ రామఅప్పలనాయుడు, ఎంఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బురద చల్లే పనులు మానుకోరా..?

● వైసీపీ తీరుపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖుద్దూస్ ధ్వజం

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అసమర్థ, అవినీతి పాలనకు ప్రజలు బుద్ధి చెప్పినా ప్రభుత్వంపై బురద చల్లే పనులు వైసీపీ నాయకులు మానుకోలేకపోతున్నారని పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహ్మద్ ఖుద్దూస్ ధ్వజమెత్తారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలన అభివృద్ధి చేయడం చేతకాక మూడు రాజధానుల జపంతో కాలం గడిపారని ప్రపంచ స్థాయి సంస్థ గుగూల్‌ని విశాఖకు తీసుకు రావడంతో వారిలో వణుకు మొదలైందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం వైసీపీకి ఏ మాత్రం ఇష్టం లేకుండా పోయిందని, విమర్శలకు కూడా హద్దు లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ, వైసీపీ అహంకార పాలనకు 11 సీట్లు ఇచ్చినా సిగ్గు లేకుండా రాష్ట్రంపై గుడ్డకాల్చి వేసే చందంగా తయారయ్యారని విమర్శించారు. వైసీపీ పాలనలో విదేశీ విద్యకు చరమగీతం పాడారని, ఒక్క కంపెనీ కూడా తీసుకురాకుండా ఉన్న వాటిని తరిమికొట్టి నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లు ఎంతగానో శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పోతుంటే వైసీపీ ఇక భవిష్యత్తులో గెలవదనే నిర్ణయానికి వచ్చి కువిమర్శలు చేయడమే పరిపాటిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఫణిదపు దుర్గ, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.విజయ్, డి.శ్యామ్, సుభాని, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## విద్యుత్ విజిలెన్స్ బృందాల ఆకస్మిక తనిఖీలు


తనిఖీల్లో పాల్గొన్న ఉద్యోగులు, అధికారులు

తెనాలి క్రైం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెనాలి రూరల్ మండలంలోని 9 గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ బృందాలు గురువారం విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 45 మంది అధికారులు, 135 మంది సిబ్బంది, 45 బృందాలుగా ఏర్పడి 3358 సర్వీసులను తనిఖీలు చేశారు. వాటిలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారు, అనుమతి లోడ్ కన్నా అధికంగా విద్యుత్ వాడుతున్న వారిని గుర్తించి రూ.2.26 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో విద్యుత్ ఆపరేషన్స్ విభాగం డీఈఈ కె.రాజశేఖర్, విజిలెన్స్ డీసీఈ మల్లిఖార్జునప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు. ఇంజనీర్ వివి చిరంజీవి, ఆపరేషన్స్ విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ సిహెచ్ రమేష్ పర్యవేక్షణలో బృందాలు తనిఖీలు నిర్వహించారు.



ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ఆర్ డైరెక్టర్ ఆచార్య భవిత, ప్రోగ్రాం సీనియర్ ఆఫీసర్ వెంకటరమణ, విద్యార్థులు

## పోషకాహార సమస్యలను గుర్తించాలి

● సీఎస్ఆర్ డైరెక్టర్ ఆచార్య భవిత

ఏ ఎన్ యూ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సమాజంలో పోషకాహార సమస్యలను గుర్తించి పౌష్టికాహారం అందించే దిశగా అడుగులు వేస్తామని సీఎస్ఆర్ డైరెక్టర్ ఆచార్య బి.భవిత అన్నారు. గురువారం ఫుడ్ అండ్ న్యూట్రిషన్, సీఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆహార దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత, పోషకాహారం సహజ వనరులు, వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార నష్టాలు, వ్యర్థాలు తగ్గించాలని పేర్కొన్నారు. ఆహార భద్రతను ప్రోత్సహించడం, ఆహారంతో వ్యాధులను నివారించాలని సూచించారు. ఆహార భద్రతకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ ఉండాలన్నారు. పోషకాహార సమస్యలను గుర్తించి వారికి మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం ప్రోగ్రాం సీనియర్ ఆఫీసర్ ఎమ్.వెంకటరమణ మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో ఇబ్బందులు పడే మహిళలకు మంచి పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. వర్సిటీలో ఉన్న యువత పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో పరిశోధకులు కిషోర్‌రెడ్డి, అపర్ణ, స్ఫూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలతో.. కళకళలాడుతున్న పంటలు


ఏపుగా పెరుగుతున్న పసుపు


పొట్ట దశలో ఉన్న వరిపైరు

కొల్లిపర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): డెల్టా ప్రాంతమైన కొల్లిపర మండలంలో కురుస్తున్న వర్షాలు కారణంగా మెట్ట, మాగాణి భూముల్లో వేసిన పంటలు కళకళలాడుతున్నాయి. ఈ సంవత్సరం మండలంలో వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు, దావులూరిపాలెం, బొమ్మువానిపాలెం, హనుమాన్‌పాలెం, అన్నవరం, అన్నవరంలంక గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు కంద, అరటి పంటలను సాగు చేశారు. ధర కూడా ఆశాజనకంగా ఉండటంతో ఆపంటలను రైతులు కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్నారు. అరటి, కంద పంటలకు మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉండటంతో ఆ పంటల్లో అధిక దిగుబడులు సాధించటానికి రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉద్యానవన శాఖాధికారుల సూచనలు, సలహాల మేరకు ఎరువులను చల్లుతున్నారు. పంటలకు తెగుళ్ళు ఆశించకుండా మందులను పిచికారి చేస్తున్నారు. పసుపు పంటకు కూడా తగిన ధర వస్తుందని ఆశతో రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. పసుపు సాగు పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రైతులు సాగు చేసిన పసుపు పంట కూడా కళకళలాడుతుంది. పసుపు పంటకు తెగుళ్ళు ఆశించకుండా మందులను పిచికారీ చేస్తున్నారు. అదే విధంగా మండలంలోని రైతులు వరిని కూడా అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. కాల్వలకు సరైన సమయంలో నీరు విడుదల చేయడంతో పాటు రైతులు వెద పద్ధతి ద్వారా ఎక్కువ శాతం మంది వరిని సాగు చేశారు. ఈ సంవత్సరం వరుణుదేవుడు కరుణించడంతో వరి పంట కళకళలాడుతుంది. వర్షాలు కారణంగా రైతులు వరికి ఎరువులను అందిస్తున్నారు. ముందస్తుగా వేసిన వరినాట్లు దుబ్బు, పొట్ట దశకు రావడంతో ఎటువంటి తెగుళ్ళు ఆశించకుండా రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు మేరకు మందులను పిచికారీ చేస్తున్నారు. ధాన్యానికి కూడా తగిన ధర వస్తుందని ఆశతో రైతులు వరిలో అధికదిగుబడులు సాధించటానికి తగిన శ్రద్ధ చూపుతున్నారు.


ఎరువులను చల్లటానికి సిద్ధం చేస్తున్న రైతులు

## మంత్రి మనోహర్‌కు వేద పండితుల ఆశీర్వచనం


మంత్రి మనోహర్‌ను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను బ్రాహ్మణ సేవా సమితి వేదాశీర్వచనంతో సత్కరించారు. బోసురోడ్డులోని ఎన్ఆర్కే కల్యాణ మండపంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి 40 మంది వేద పండితులు మనోహర్‌ను ఆశీర్వదించారు. బోసురోడ్డులోని క్యాంపు కార్యాలయం నుంచి వేద మంత్రాలు, మేళతాళాలతో సభా వేదికకు మంత్రిని తీసుకొచ్చారు. పురుషోత్తమశర్మ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తున్నామన్నారు. సమితి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అందించేందుకు సహకరిస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహమూర్తి మాట్లాడుతూ.. బ్రాహ్మణులకు సముచిత స్థానం ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి బ్రాహ్మణులు అండగా నిలవాలన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ జూటూరి దుర్గాప్రసాద్, నాటక అకాడమీ డైరెక్టర్ ఎంవీ సుబ్రహ్మణ్య రత్నాకర శాస్త్రి, విజయవాడ దుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు సుబ్రహ్మణ్య కుమార్, తిరుచానూరు అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ, విద్యావేత్త అంజిబాబు, సీఏ కెవి సుబ్బారావు, శ్యామసుందరశర్మ, మామిళ్లపల్లి మృత్యుంజయప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, సూర్యప్రకాశరావు, పుచ్చా విజయ్‌కుమార్ ప్రసంగించారు. పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు.

### ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ


దివ్యాంగురాలి గోడు వింటున్న మంత్రి మనోహర్

పట్టణంలో ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వీకరించారు. బోసురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురు తమ సమస్యలు వివరించి మంత్రికి వినతి పత్రాలు ఇచ్చారు. దివ్యాంగురాలు, మహిళలు విలపిస్తూ చెప్పిన సమస్యలను విని మంత్రి వారిని అనునయించారు. ఐతానగర్ సమాధుల తోట స్థలం కోసం స్థానికులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. దశాబ్ద కాలంగా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఉపయోగం లేకుండా పోయిందని వారు మంత్రి వద్ద వాపోయారు.


జీఎస్టీ అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు తదితరులు

## జీఎస్టీ 2.0తో సామాన్యులకు తగ్గిన భారం

పొన్నూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జీఎస్టీ 2.0తో సామాన్యులకు, మధ్యతరగతి, పేద ప్రజలపై భారం తగ్గుతుందని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. పొన్నూరు పట్టణంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ జరిగింది. పట్టణంలోని ఆటోస్టాండ్ నుంచి పలు ప్రాంతాల మీదుగా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు జీఎస్టీ తగ్గింపు వలన కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఆటో వాహనాలకు సంబంధించి స్పేర్ పార్ట్స్‌పై జీఎస్టీ తగ్గించడం వల్ల మరమ్మతుల భారం తగ్గిందన్నారు. అలాగే కొత్త ఆటోల కొనుగోలుపై జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పట్టణానికి చెందిన పలు వర్గాల ప్రజల పాల్గొని జీఎస్టీ తగ్గింపు ప్రభావం గురించి వివరించారు. గృహోపకరణాల నుంచి, గృహాల్లో వినియోగించే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.అమృతరాణి, అర్బన్ సీఐ ఎల్ వీరానాయక్, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. వాహన షోరూమ్‌లలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాహన షోరూములలో తగ్గింపు ధరలపై ప్రదర్శించిన పట్టికలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జియావుల్ హక్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అమృతరాణి పాల్గొన్నారు.

## యాసిన్‌కు ఘన నివాళి

పొన్నూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): షేక్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షేక్ యాసిన్ జయంతిని గురువారం పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో యాసిన్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ ఇన్చార్జి అంబటి మురళీకృష్ణ, యాసిన్ కుమారుడు షేక్ సైపుల్లా, నాజర్, ఎండేటి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 23వ వార్డులో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక సంతకాల సేకరణ కార్యక్రమం వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం

● ఆరోగ్య కేంద్రం అధికారి వేముల ప్రియాంక


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రియాంక

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని నందులపేట ఆరోగ్య కేంద్రం అధికారి వేముల ప్రియాంక తెలిపారు. గురువారం ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 1994 చట్టం ప్రకారం పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ నిషేధించారని, ఇందుకు భిన్నంగా పరీక్షలు జరిపితే ల్యాబ్‌లు గాని, వైద్యులు గాని, సిబ్బంది గాని చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అంశాన్ని అన్ని వైద్యశాలలు, ల్యాబ్‌లలో ఆరోగ్య సిబ్బందికి వివరించాలన్నారు. ఆడ పిల్లలైన మగ పిల్లలైన ఇద్దరు సమానమనే భావన తల్లిదండ్రులకు కల్పించాలని, ఆడ పిల్లల సంఖ్యను పెంచి సమతుల్యతను సాధించాలన్నారు. బాలచంద్రమౌళి, పుష్పలత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


బాణసంచా విక్రయ స్టాల్స్ ఏర్పాటు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

● తహసీల్దార్ జియావుల్ హక్

పొన్నూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాణసంచా విక్రయదారులు అనుమతులు తప్పనిసరిగా పొందాలని తహసీల్దార్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బాణసంచా విక్రయదారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష జరిగింది. పట్టణంలో భావనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న విక్రయ స్టాల్స్ ప్రాంగణాన్ని అధికారుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. విక్రయానికి సంబంధించి అన్ని అనుమతులు తీసుకోవాల్సిందేనన్నారు. విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా అగ్ని మాపక శాఖకు చెందిన రక్షణ పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా విక్రయాలు నిర్వహించాలని వివరించారు. విక్రయదారులు అన్ని శాఖల క్లియరెన్స్ సర్టిఫికెట్లు పొందిన తరువాత మాత్రమే స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, అర్బన్ సీఐ ఎల్ వీరానాయక్, అగ్నిమాపక శాఖ అధికారి వెంకటటేశ్వరరావు, రూరల్ ఎస్ఐ గండు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్లేట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

## దాతల ప్రోత్సాహం అభినందనీయం

● ఎంఈవో వెంకటేశ్వర్లు

కొల్లిపర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దాతల ప్రోత్సాహం అభినందనీయమని, విద్యాభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో స్నేహహస్తాలు ఫౌండేషన్ అందజేసిన నోట్ పుస్తకాలు, ప్లేట్లు, పెన్నులను విద్యార్థులకు అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. స్నేహ హస్తాలు ఫౌండేషన్ సమన్వయకర్త కరిముల్లా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అనేక రకాలుగా సాయం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దీనమ్మ, ఎంఈవో ఝాన్సీలత, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, నర్సరీ నిర్వాహకులు వంగా శేషిరెడ్డి, ఉపాధ్యాయులు రాము, వెంకాయమ్మ, శ్రీలక్ష్మి, నాగూర్‌బీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పైకి వెళ్లకుండా మారీసుపేటలో అడ్డుగోడ


రైల్వే లైనుకు అడ్డుగా కట్టిన గోడ

తెనాలి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మారీసుపేట వద్ద రైల్వే ట్రాక్ పైకి నడిచి వెళ్లకుండా రైల్వే శాఖ అడ్డుగోడ కట్టింది. పాండురంగ పేట వైపు నుంచి మొండిగోడలు దాటుకుంటూ రైల్వే ట్రాక్ మీదుగా నిత్యం వందలాది మంది మారీసుపేట మీదుగా పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వే లైన్లు పెరగడం, వేగం పరిమితి పెంచడంతో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా రైల్వే అధికారులు గోడలు నిర్మించారు. దీంతో ప్రయాణీకులు రైలు పట్టాల మీదకు పోయే అవకాశం లేదు. పాండురంగపేట నుంచి పట్టణానికి రాకపోకలకు ఇక పినపాడు మార్గమే శరణ్యం. రైల్వే శాఖ జాగ్రత్త చర్యలను పలువురు అభినందించారు.